LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,188 | పేజీలు -12 | సోమవారం - 03 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-




## 'నాకు సొంత ఇల్లే లేదు'..
## భారీ మెజార్టీ ఇస్తేనే పోటీ చేస్తా



- ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా లక్ష్యం
- తెలంగాణ రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గ ప్రజలు తనకు భారీ మెజార్టీతో గెలిపిస్తామని ముందస్తుగా హామీ ఇస్తేనే తాను పోటీకి దిగుతానని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గ ప్రజలు తనకు భారీ మెజార్టీతో గెలిపిస్తామని ముందస్తుగా హామీ ఇస్తేనే తాను పోటీకి దిగుతానని ఆయన స్పష్టం చేశారు.ప్రజల పూర్తి మద్దతు, నమ్మకం ఉంటేనే రాజకీయాల్లో కొనసాగుతానని మిగతా 2లో



### కాంగ్రెస్ పాలనలో
## ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరం

- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.
- రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్-బీఆర్‌టీయూ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 2లో

### హైదరాబాద్‌ను ఇలా చూడటం
# నాకెంతో సంతృప్తినిచ్చింది

### ఉజ్జయిని మహంకాళి ఆలయంలో సీఎం రేవంత్

- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయానికి వెళ్లారు.
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు.
- ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అమ్మవారికి తొలి బోనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్పించారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయానికి వెళ్లారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున అమ్మవారికి తొలి బోనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్పించారు.బోనాలు సమర్పించేందుకు వచ్చిన భక్తులతో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో సందడి నెలకొంది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో దేవస్థానం అధికారులు సాధారణ భక్తుల కోసం 3 క్యూ లైన్లు, బోనాల సమర్పించేందుకు వచ్చిన భక్తుల కోసం రెండు క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. మిగతా 2లో

# వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం..

### యువతకు ప్రధాని మోదీ పిలుపు

- వికసిత భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా 'నశా ముక్త్ యువ' ప్రారంభం
- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ యువతకు ప్రధాని మోదీ పిలుపు
- 2047 నాటికి వికసిత భారత్ సాధనకు ఆరోగ్యవంతమైన యువత అవసరమని స్పష్టీకరణ
- దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం క్రీడలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ

గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైనట్లు వెల్లడించిన ప్రధాని దేశ యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి దూరంగా,



శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే 'వికసిత భారత్' సంకల్పం నెరవేరుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో నేటి తరం యువత చూపిస్తున్న నిబద్ధత, సామాజిక స్పృహ తన నమ్మకాన్ని మరింత బలపరిచాయని ఆయన ప్రశంసించారు. నేడు 'నశా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రధాని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించి ప్రసంగించారు.దేశవ్యాప్తంగా యువతను ఏకతాటిపైకి తెచ్చి, మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. 'మై భారత్' వాలంటీర్ల నేతృత్వంలో ఇది ఒక ప్రజా భాగస్వామ్య (జన్ భాగీదారీ) ఉద్యమంగా రూపుదిద్దుకుంది. "మనం ఒక గొప్ప, ముఖ్యమైన సంకల్పం కోసం ఇక్కడ సమావేశమయ్యాం. ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యక్తి, కుటుంబం లేదా సమాజం కోసం కాదు. ఇది దేశం కోసం. వికసిత భారత్ దిశగా దేశం అడుగులు వేస్తున్నప్పుడు, యువత డ్రగ్స్ సమస్యకు దూరంగా ఉండటం అత్యవసరం" మిగతా 2లో

## ఇరాన్‌పై దాడులు ఆపేస్తున్నాం.. శాంతి ఒప్పందానికి అంగీకారం

- ఇరాన్‌పై దాడులు, శాంతి ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు.
- ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాల అభ్యర్థన మేరకు.. ఆ దేశంపై దాడులకు వేసిన ప్రణాళికలను వాయిదా వేయడానికి అమెరికా, ఇజ్రాయెల్ అంగీకరించాయని ట్రంప్ ప్రకటించారు.



ఇరాన్‌పై దాడులు, శాంతి ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాల అభ్యర్థన మేరకు.. ఆ దేశంపై దాడులకు వేసిన ప్రణాళికలను వాయిదా వేయడానికి అమెరికా, ఇజ్రాయెల్ అంగీకరించాయని ట్రంప్ ప్రకటించారు.యుద్ధాన్ని ముగించేందుకు పశ్చిమాసియాలోని మిత్రదేశాలు ఒక ఒప్పందానికి సంబంధించిన ప్రాథమిక అవగాహన కుదుర్చుకున్నామని, హర్మూజ్ జల సంధిని తక్షణమే తెరుచుకోనుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ట్రంప్ తన సొంత మిగతా 2లో

## ఏపీ అభివృద్ధిలో ఆస్ట్రేలియా భాగస్వామ్యం.. మంత్రి లోకేశ్ చొరవతో 4 ఎంఓయూలు

- ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య నాలుగు కీలక రంగాల్లో వ్యూహాత్మక ఒప్పందాలు
- గతంలో మంత్రి లోకేశ్ పర్యటనకు కొనసాగింపుగా కుదిరిన ఎంఓయూలు
- ఏపీలో సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- ఆటిజం విద్య, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- యువతకు ప్రపంచస్థాయి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమన్న మంత్రి లోకేశ్



ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య సంబంధాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఇరుప్రాంతాల మధ్య అభివృద్ధి, నైపుణ్యం, ఆవిష్కరణలే లక్ష్యంగా నాలుగు కీలక రంగాల్లో వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్, మిగతా 2లో

## 'భోగాపురం.. జీఎంఆర్‌తో ఎందుకు మాట్లాడించలేదు'



- ఎన్నికలకు ముందు శంకుస్థాపనలు చేయడం చంద్రబాబుకు అలవాటే అంటూ ఎద్దేవా చేశారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్.
- భోగాపురం ఎయిర్‌పోర్టుపై క్రెడిట్ చోరీ చేసిన చంద్రబాబు.. కుప్పం ఎయిర్‌పోర్టు ఏమైందో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎన్నికలకు ముందు శంకుస్థాపనలు చేయడం చంద్రబాబుకు అలవాటే అంటూ ఎద్దేవా చేశారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. భోగాపురం ఎయిర్‌పోర్టుపై క్రెడిట్ చోరీ చేసిన చంద్రబాబు.. కుప్పం ఎయిర్‌పోర్టు ఏమైందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీకే అబద్దాలు చెప్తే ఇక ప్రజల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలి. ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంలో జీఎంఆర్‌తో ఎందుకు మాట్లాడించలేదు అని ప్రశ్నించారు.మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తాజాగా విశాఖలో మీడియాతో మాట్లాడుతూ..'భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభం కావడం సంతోషం. ఉత్తరాంధ్ర అభివృద్ధికి

మిగతా 2లో

### కేంద్ర పన్నుల వాటాతో ఏపీ అభివృద్ధి
# మరింత వేగవంతం

### ఏపీకి కేంద్రం నుంచి రూ.4,597 కోట్ల అదనపు పన్నుల వాటా విడుదల

- నిధులు కేటాయించినందుకుం ప్రధానికి, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- సాధారణ తేదీ కంటే ముందుగానే నిధులు విడుదల చేయడంపై హర్షం
- ఈ సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని వెల్లడి
- కేంద్ర సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతో దోహదపడుతుందని సీఎం పేర్కొన్నారు
- కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి సకాలంలో పన్నుల వాటా కేటాయిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.
- కేంద్ర సహకారంతో ఏపీలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.



కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి సకాలంలో పన్నుల వాటా కేటాయిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్ర సహకారంతో ఏపీలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అదనపు పన్నుల వాటా కేటాయింపుపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన విడుదలయ్యే పన్నుల వాటాతో పాటు అదనంగా రూ.4,597 కోట్ల పన్నుల వాటా కేటాయించారని వెల్లడించారు.రాష్ట్ర పన్నుల వాటాను కేంద్రప్రభుత్వం సకాలంలో కేటాయించడంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలం చేకూరుస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. అదనపు పన్నుల వాటా విడుదలతో ఏపీలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతున్నాయని మిగతా 2లో

### బోనాలను గతంలో పట్టించుకోలేదు..
## కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా



- కులాలకు అతీతంగా జరిపే అద్భుత పండుగ బోనాలు: కేటీఆర్
- సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్
- గత ప్రభుత్వాలు బోనాలను గుర్తించలేదని విమర్శ
- కేసీఆర్ పాలనలోనే బోనాలకు ఐ రాష్ట్ర పండుగ హోదా వచ్చిందన్న మాజీ మంత్రి
- వర్షాలు బాగా పడి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు వెల్లడి

నేడు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. మిగతా 2లో

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరం

రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్-బీఆర్టీయూ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.12,000 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చినా, అధికారంలోకి వచ్చి 30 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆరోపించారు.ఆటో డ్రైవర్లు నిత్యం పెరుగుతున్న డీజిల్, పెట్రోల్, సీఎన్‌జీ ధరలు, విడిభాగాల ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు, ఫైనాన్స్ ఈఎంఐలు, కుటుంబ పోషణ భారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వారికి భరోసా కల్పించాల్సిన సమయంలో పూర్తిగా నిర్లక్ష్యం వ్యవహరిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో అనేక మందికి ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, ఆటో డ్రైవర్ల కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంతో పాటు శాశ్వత సంక్షేమ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రమాద బీమా పథకం ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అందించి ఆర్థిక భరోసా కల్పించిందని తెలిపారు.

## ఇరాన్‌పై దాడులు ఆపేస్తున్నాం.. శాంతి ఒప్పందానికి అంగీకారం

సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు."ఈ కొత్త ఒప్పందం ద్వారా ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి మూతపడిన ఇంధన రవాణా మార్గమైన 'హార్ముజ్ జలసంధి'తక్షణమే, పూర్తిస్థాయిలో తెరవాల్సి ఉంటుంది" అని తెలిపారు. "రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఎన్నడూ లేనంత సైనిక బలం, శక్తితో ఇరాన్‌పై విరుచుకుపడేందుకు అమెరికా పూర్తి సిద్ధంగా ఉంది. అయినప్పటికీ, ఒక ఒప్పంద రూపకల్పనపై ప్రాథమిక అంగీకారం కుదరడంతో దాడులను వాయిదా వేయాలని ఇరాన్, ఇతర పశ్చిమాసియా దేశాలు నన్ను కోరాయి. ఈ ఒప్పందంలో 'హార్ముజ్ జలసంధిని తక్షణమే, పూర్తిగా తెరవడం, ఇరాన్ అణు ముప్పును అంతం చేయడం వంటి అంశాలు ఉన్నాయి" అని ట్రంప్ తెలిపారు. "ఈ అభ్యర్థనతో ప్రపంచ శ్రేయస్సు కోసం, సంపన్నమైన ఇరాన్ మనుగడ కోసం దాడులను నిలిపివేయడానికి నేను అంగీకరించాను. అయితే ఇది త్వరగా ఒప్పందం కుదుర్చుకోవడంపై ఆధారపడి ఉంటుంది" అని ట్రంప్ స్పష్టం చేశారు. అలాగే, ఇజ్రాయెల్ సైతం ఇరాన్‌తో ఒప్పందాన్ని పూర్తి చేసే, యుద్ధాన్ని ముగించేందుకు కలిసి పనిచేయనున్నట్లు అంగీకరించిందని ట్రంప్ చెప్పారు. 'అందరం కలిసి ఈ పని పూర్తిచేద్దాం' అని ఆయన పిలుపునిచ్చారు.ఈ వారంలో భారీ దాడులకు ప్లాన్ చేస్తున్నట్లు అమెరికా మీడియాలో కథనాలు వెలువడిన వేళ.. ఇరాన్‌పై దాడి తీవ్రంగా దెబ్బతీస్తామని ట్రంప్ హెచ్చరించారు. క్యాబినెట్ సమావేశం అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. ఇరాన్ దాడికి వచ్చేలా దాడులకు ట్రంప్ ఉత్తర్వులు జారీ చేశారని, ఇవి శని, ఆదివారాల్లోనే ప్రారంభం కావచ్చని 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' పేర్కొంది. ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌కు చెందిన ఇంధన సంబంధిత లక్ష్యాలపై ఉమ్మడి దాడులకు ప్రణాళిక చేసినట్లు సీబీఎస్ న్యూస్ తెలిపింది. ఈ దాడులను ట్రంప్ ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వనప్పటికీ, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య సమన్వయం కొనసాగుతోందని పలు వర్గాలు ఉటంకిస్తూ నివేదించాయి. యుద్ధం ప్రారంభమైన మొదటి దశ తర్వాత ఇజ్రాయెల్ మళ్లీ ఇరాన్‌పై దాడుల్లో భాగస్వామ్యం కావడం ఇదే తొలిసారి కానుంది.

## ఏపీ అభివృద్ధిలో ఆస్ట్రేలియా భాగస్వామ్యం.. మంత్రి లోకేశ్ చొరవతో 4 ఎంఓయూలు

ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అభివృద్ధి, బహుళ సాంస్కృతిక వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. గతేడాది తాను ఆస్ట్రేలియాలో జరిపిన పర్యటన సందర్భంగా జరిగిన చర్చలకు ఇది కార్యాచరణ రూపమని మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా తెలిపారు.మంత్రి నారా లోకేశ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ఒప్పందాలు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కుదిరాయి. ముఖ్యంగా క్లీన్ ఎనర్జీ, అత్యాధునిక తయారీ, సమ్మిళిత విద్య, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో ఈ భాగస్వామ్యం కీలకం కానుంది. ప్రతిభ, ఆవిష్కరణ, ఉమ్మడి శ్రేయస్సు పునాదులపై ఆంధ్రప్రదేశ్-ఆస్ట్రేలియా భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు ఈ ఒప్పందాలు దోహదపడతాయని లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా బృందం సీఎం చంద్రబాబుతోనూ సమావేశమైంది.పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్, ఆవిష్కరణల హబ్‌గా మార్చే దిశగా తొలి అడుగు పడింది. ఐఐటీ తిరుపతి, ఏపీ ప్రభుత్వానికి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (జశీజుజు), సిడ్నీకి చెందిన యూఎన్ఎస్ డబ్ల్యూ యూనివర్సిటీ సంయుక్తంగా ఏపీలో "సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" ఏర్పాటు చేయనున్నాయి. దీని ద్వారా అత్యాధునిక సోలార్ పీవీ తయారీ, రీసైక్లింగ్, పరిశ్రమ ఆధారిత పరిశోధన, ఫ్యాకల్టీ అభివృద్ధి, ప్రపంచస్థాయి నైపుణ్య శిక్షణపై దృష్టి సారిస్తారు."ప్రతి చిన్నారి నేర్చుకోవడానికి, ఎదగడానికి, రాణించడానికి అర్హులు" అనే ఉద్దేశంతో ఆటిజం, ఇతర న్యూరోడైవర్స్ అభ్యసన అవసరాలున్న విద్యార్థులకు సమ్మిళిత విద్యను బలోపేతం చేసేందుకు మరో ఒప్పందం కుదిరింది. యూఎన్ఎస్ డబ్ల్యూ సిడ్నీ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తాయి. ప్రత్యేక ఉపాధ్యాయులకు, సాధారణ టీచర్లకు ఆధునిక శిక్షణ అందించి, ఏపీ విద్యార్థుల అవసరాలకు తగిన వనరులను అభివృద్ధి చేస్తారు.అలాగే, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తూ, రౌండ్ డింపుల్ సంస్థ భాగస్వామ్యంతో ఎంపిక చేసిన ఉన్నత విద్యాసంస్థల్లో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. దీని ద్వారా విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా గోప్యంగా వెల్‌నెస్ అసెస్‌మెంట్‌లు, వర్చువల్ కౌన్సెలింగ్ సేవలను పొందవచ్చు.రాష్ట్ర యువతకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఏపీఎస్ఎస్‌డీసీ, ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా వృత్తి విద్య, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, వృత్తిపరమైన ధ్రువపత్రాలు, అంతర్జాతీయ ఉపాధి మార్గాలను బలోపేతం చేస్తారు. ఈ చర్యల ద్వారా నేటి ఉద్యోగాలకే కాకుండా, రేపటి కెరీర్‌లకు సైతం ఏపీ యువతను సిద్ధం చేస్తున్నామని లోకేశ్ వివరించారు.

## వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం..

అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాశీతో ఈ కార్యక్రమానికి ఉన్న అనుబంధాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. "కాశీ ఎంపీగా, ఈ కార్యక్రమం గతేడాది పవిత్ర కాశీ క్షేత్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కావడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. దీనివల్ల ఈ కార్యక్రమానికి శాస్త్రీయ దృక్పథంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, సాధువుల ఆశీస్సులు, సాంస్కృతిక వారసత్వం కూడా తోడయ్యాయి" అని ఆయన అన్నారు. 2025 జులైలో వారణాసిలో జరిగిన యూత్ స్పిరిచ్యువల్ సమ్మిట్‌లో దేశంలోని 125 ఆధ్యాత్మిక సంస్థలు ఐదేళ్ల రోడ్‌మ్యాప్‌తో 'కాశీ డిక్లరేషన్'ను ఆమోదించాయని, వారంతా లక్షలాది పౌరులకు సేవ చేస్తున్నారని మోదీ వివరించారు.యువతను దేశానికి 'అమృత తరం' (అమృత్ పీఢి)గా అభివర్ణించిన ప్రధాని.. "రాబోయే 20-25 ఏళ్లలో మీ జీవితాలకు మీరే దిశానిర్దేశం చేసుకుంటారు. 2047 నాటికి వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేసేది మీరే. ఆ విజయాన్ని సంపూర్ణంగా ఆస్వాదించేది కూడా మీరే. దేశానికి మీ శక్తి, సృజనాత్మకత, ప్రతిభ ఎంతో అవసరం. కాబట్టి దేశం కోసం, మీ సొంత జీవితాల కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండండి" అని పిలుపునిచ్చారు.ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు, ధ్యాన శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 'మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే యువతే వికసిత భారత్‌కు అసలైన బలం' అనే సందేశాన్ని దేశంలోని ప్రతి యువకుడికి చేర్చడమే ఈ ఉద్యమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## 'భోగాపురం.. జీఎంఆర్‌తో ఎందుకు మాట్లాడించలేదు'

భోగాపురం ఎయిర్‌పోర్ట్ కీలకం. నిర్మాణం చేసిన జీఎంఆర్ సంస్థకు కూడా అభినందనలు. దేశ ప్రధాని ముందే సీఎం, డిప్యూటీ సీఎం.. వైఎస్ జగన్‌పై విమర్శలు చేయడమేంటి?. ప్రధాని ముందే అబద్ధాలు చెప్పారు. ప్రధానికే అబద్ధాలు చెప్తే ఇక ప్రజల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలి. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కష్టం ఎవరిది అనేది అందరికీ తెలుసు. కొబ్బరికాయ కొట్టి.. గుమ్మడికాయ కట్టింది మాత్రమే బాబు.. ఎయిర్‌పోర్ట్ కట్టింది మాత్రం వైఎస్ జగన్.2019లో బాబు ఎయిర్‌పోర్టుకి శంకుస్థాపన చేసినప్పటికి కేవలం 270 ఎకరాలు మాత్రమే సేకరించారు. ఉమ్మడి ఏపీలో బాబు వేసిన శిలాఫలకాలు వందల్లో ఉన్నాయి. మేము అధికారంలోకి వచ్చాక 2020లో జీఎంఆర్‌తో ఎయిర్‌పోర్ట్ ఇన్ కార్పొరేషన్ అయ్యింది. వైఎస్సార్‌సీపీ హయాంలోనే భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు వేగంగా జరిగాయి. 150కి పైగా న్యాయ వివాదాలు పరిష్కరించి ఎయిర్‌పోర్టు నిర్మాణం చేశాం. వైఎస్సార్‌సీపీ హయాంలో భోగాపురం ఎయిర్‌పోర్టు కోసం 2700 ఎకరాల భూసేకరణ చేశాం. అన్ని అనుమతులు వచ్చాకనే వైఎస్ జగన్ శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసిన రోజు 2026లో ఎయిర్‌పోర్టును ప్రారంభిస్తామని వైఎస్ జగన్ చెప్పారు.ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంలో జీఎంఆర్‌తో ఎందుకు మాట్లాడించలేదు. ప్రారంభోత్సవంలో జీఎంఆర్ మాట్లాడితే వాస్తవాలు బయటకు వస్తాయని మాట్లాడించలేదు. భోగాపురం ఎయిర్‌పోర్టులో క్రెడిట్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్న చంద్రబాబు.. కుప్పం ఎయిర్‌పోర్టు ఏమైందో చెప్పాలి. 2017లోనే చంద్రబాబు కుప్పం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేశారు.. దాని సంగతేంటి?. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర ఏంటి?. ఉత్తరాంధ్రకు చంద్రబాబు ఏం చేశారో చెప్పాలి. వైఎస్సార్‌సీపీ హయంలోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి జరిగింది. చంద్రబాబు ఓటు బ్యాంకుగా ఉత్తరాంధ్రను వాడుకున్నారు. అబద్ధాలు చెప్పే నాయకుడి కోటాలో బాబుకి గిన్నిస్ బుక్ రికార్డ్ ఇవ్వాలి. రాష్ట్రంలో అయితే రెడ్ బుక్ లేకపోతే గిన్నిస్ బుక్ నడుస్తుంది. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగాన్ని ఈ ప్రభుత్వం వదిలేసింది. ఈ రెండున్నర సంవత్సరాల్లో రెడ్ బుక్, గిన్నిస్ బుక్, బాబు ఫేస్ బుక్ తప్ప ఏమీ లేదు. ఎవరికో పుట్టిన బిడ్డకి బాబు ఘనంగా బారసాల చేసినట్టు ఉంది.

## హైదరాబాద్‌ను ఇలా చూడటం నాకెంతో సంతృప్తినిచ్చింది

లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ బందోబస్తుతోపాటు ఎక్కడికక్కడ సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా వాటర్ క్యాంప్స్ ఏర్పాటు చేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్స్, అంబులెన్స్‌లు ఏర్పాటు చేశారు.హైడ్రా పనితీరు గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్ చేశారు. క్యూర్ పరిధిని క్యూర్ చేస్తూ చెరువులకు జీవం పోస్తోందనన్నారు. 'ఉప్పల్ నల్ల చెరువుకు జలకళ, వర్షాలతో చెరువుకు భారీగా వరద నీరు' అంటూ హైడ్రా ట్వీట్ చేసింది. దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ.. 'చెరువుల పునరుజ్జీవంతో రూపురేఖలు మారుతున్న మన హైదరాబాద్‌ను చూడటం నాకెంతో సంతృప్తినిచ్చింది. హైదరాబాద్ క్యూర్ పరిధిని క్యూర్ చేసుకుంటూ.. మన చెరువులకు జీవం పోస్తూ.. భావి తరాలకు జీవంతో నిండిన భవిష్యత్తును అంకితం చేస్తోంది హైడ్రా. ఉప్పల్ నల్ల చెరువు పునరుజ్జీవానికి అహర్నిశలు శ్రమించిన హైడ్రా అధికారులకు, సిబ్బందికి నా హృదయపూర్వక అభినందనలు. చెరువులను పరిరక్షించడం అంటే కేవలం నీటి వనరులను కాపాడటం మాత్రమే కాదు.. భావి తరాల భవిష్యత్తును భద్రపరచడం కూడా. ప్రతి చెరువును కాపాడుతూ.. ప్రతి అంగుళం ప్రజా ఆస్తిని సంరక్షిస్తూ ముందుకు సాగుతాం' అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.చారిత్రక ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ఆషాఢ మాసం బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి తొలిబోనం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు.సీఎం రేవంత్ సహా పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులు బోనాలు సమర్పించారు. బోనాల వేళ భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. అమ్మవారిని దర్శించుకున్న నగర సీపీ సజ్జనార్ కీలక సూచనలు చేసారు.ముఖ్యమంత్రి రేవంత్ సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అమ్మవారికి తొలి బోనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్పించారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీపీ సజ్జనార్ దంపతులు ఈరోజు (ఆదివారం) అమ్మవారిని దర్శించుకున్నారు. సజ్జనార్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నానని తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఆషాఢ బోనాలకు ఎంతో ఘనమైన చారిత్రక నేపథ్యం ఉందని చెప్పుకొచ్చారు.

### తరలి వచ్చిన ప్రముఖులు

కాగా, ప్రస్తుతం నగరవ్యాప్తంగా ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో సాగుతున్నాయని వివరించారు. ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల జాతరలు ప్రశాంతంగా ముగిశాయని సీపీ సజ్జనార్ వివరించారు. ప్రస్తుతం ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజా అమ్మవార్ల బోనాల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. భక్తుల భద్రత, రక్షణే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేసిందని వివరించారు. ఈ వేడుకల కోసం దాదాపు 2,500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ఠమైన బందోబస్తు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరంతర నిఘా కోసం ఆలయ పరిసర ప్రాంతాల్లో అత్యాధునిక ఏఐ సాంకేతికత కలిగిన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవాలని సూచించారు. ఈ ఉత్సవాలు ప్రశాంతంగా పూర్తి అయ్యేలా పోలీసు శాఖకు భక్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని సీపీ సజ్జనార్ కోరారు.సాగుతోందని ప్రధాని అన్నారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయని, ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, చివరికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి నమూనాను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రధాని మోదీ ప్రశంసించారు.పవిత్రమైన ఉత్తరాంధ్ర గడ్డపై అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సహా సుమారు రూ.18 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు.

## కేంద్ర పన్నుల వాటాతో ఏపీ అభివృద్ధి మరింత వేగవంతం

ఉద్ఘాటించారు. కేంద్రప్రభుత్వం ఏపీ అభివృద్ధికి నిరంతరం అందిస్తున్న సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతగానో దోహదపడుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అదనపు పన్నుల వాటాను విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో అందిన ఈ ఆర్థిక చేయూత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలాన్ని ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్రం నుంచి రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల అవుతుంది. అయితే, ఈసారి గడువుకు ముందే ఏపీకి అదనంగా రూ.4,597 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "అదనపు పన్నుల వాటాను కేటాయించినందుకు ప్రధాని మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ప్రజల తరఫున ధన్యవాదాలు. కేంద్రం విడుదల చేసిన ఈ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం ఎంతో కీలకమని చంద్రబాబు అన్నారు. ఈ సహకారం రాష్ట్ర పురోగతికి గొప్పగా దోహదపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి అందిన ఈ అదనపు నిధులు, రాష్ట్రంలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులకు ఊతమిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తూ నూతనంగా నిర్మించిన 'భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను గుర్తు చేసిన సీఎం, మోడీ నాయకత్వంలో ముందుకు సాగి రికార్డు సమయంలోనే ఈ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పూర్తి చేశామన్నారు. ఫ్లయింగ్ ఫిష్ రూపంలో, తెలుగుదనం ఉట్టిపడేలా నిర్మించిన ఈ ఎయిర్‌పోర్ట్‌కు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టుకున్నామని, ఇది ఉత్తరాంధ్ర సత్తా అని వ్యాఖ్యానించారు. భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఈ ప్రాంత దశాదిశ మారి వేలాది ఉద్యోగాలు వస్తాయని, ఉత్తరాంధ్ర నుంచి వలసలు తగ్గి ఇతర ప్రాంతాల నుంచే ఇక్కడికి వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.గడచిన రెండేళ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో ఉత్తరాంధ్రలో 150కి పైగా ప్రాజెక్టులు ప్రారంభించామని, ఇవి పూర్తయితే 3 లక్షల ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు తెలిపారు. అలాగే 2027 నాటికి పోలవరం ప్రాజెక్టుతో పాటు రాజధాని అమరావతి మొదటి విడత పనులను పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగానే ప్రారంభించి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో కొత్త నేతల కోసం వెతుక్కునే పరిస్థితి ఉంటే, భారతదేశంలో గత 25 ఏళ్లుగా ప్రధాని మోదీ నాయకుడిగా ఉంటూ డెమోక్రటిక్ ప్రపంచంలోనే అత్యంత గొప్ప నాయకుడిగా నిలిచారని సీఎం కొనియాడారు. అలాగే ప్రపంచ దేశాల్లో ప్రధాని మోదీ వంటి నాయకుడు లేరని, అందుకే ఆయనను తాను రోల్ మోడల్ గా తీసుకున్నానని చంద్ర బాబు నాయుడు చెప్పుకొచ్చారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ లేకుంటే 2047 విజన్ సాధ్యం కాదని చెప్పడంతో సభలో ఉన్న అందరూ లేచి నిలబడి ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. పలికినట్టేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు.ప్రధాని మోదీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనేనని చెప్పారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సీఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లల్లో రూ.2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని... దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార--గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోదీకి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

## 'నాకు సొంత ఇల్లే లేదు'.. భారీ మెజార్టీ ఇస్తేనే పోటీ చేస్తా

తన అభిప్రాయం వ్యక్తం చేశారు. తన రాజకీయ నిబద్ధతను,ఆస్తుల వివరాలను ప్రస్తావిస్తూ.. తనకు నల్లగొండలో సొంత ఇల్లు గానీ, తన సొంత గ్రామంలో ఎలాంటి భూములు గానీ లేవని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. తాను స్వార్థం కోసం కాకుండా, కేవలం ప్రజల సేవ కోసమే రాజకీయాలు చేస్తున్నానని అన్నారు.నల్లగొండ పట్టణాభివృద్ధిపై తనకున్న లక్ష్యాన్ని చాటిచెప్పిన ఆయన, నల్లగొండను సాధారణ పట్టణంలా కాకుండా ఒక అత్యాధునిక నగరంగా, రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ఇప్పటికే నల్లగొండను కార్పొరేషన్‌గా మార్చామని, రహదారులు, మౌలిక వసతుల కల్పనకు భారీగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి వివరించారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు.కంచనపల్లి గ్రామాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తామని తెలిపారు. మూడేళ్లు నల్గొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వారానికి రెండు రోజుల పాటు నియోజక వర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి రాష్ట్రంగా మారబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోదీ 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ దేశాన్ని 'వికసిత్ భారత్' దిశగా వేగంగా నడిపిస్తున్నారని పవన్ కొనియాడారు. ఆయన నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఎదుర్కొన్న విమర్శలను పవన్ గుర్తుచేసుకున్నారు. గతంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రధానిని కొందరు విమర్శిస్తున్నప్పుడు తాను చాలా బాధపడ్డానని తెలిపారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, వెనక్కి లాగే ప్రయత్నాలు జరిగినా మోదీ ఎక్కడా భయపడలేదని ప్రశంసించారు. మోదీ లాంటి ప్రధాని దేశానికి లభించడం అందరి అదృష్టమని, తనను దూషించిన వారిని కూడా క్షమించే గొప్ప గుణం ఆయనదని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

## బోనాలను గతంలో పట్టించుకోలేదు.. కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా



ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, బోనాలు కులాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ అని కొనియాడారు. సమైక్య రాష్ట్రంలో బోనాల పండుగను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, రాష్ట్ర పండుగగా గుర్తించలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారని గుర్తుచేశారు. అమ్మవారి ఆశీస్సులతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ ఎప్పుడూ చెబుతుంటారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గుడికి రూ.25 కోట్లు కేటాయించి, పండుగలను ఘనంగా నిర్వహించామని తెలిపారు.రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో పచ్చగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కేటీఆర్ చెప్పారు. రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కేటీఆర్‌కు తలసాని శ్రీనివాస్ యాదవ్ శాలువా కప్పి సత్కరించారు. కేటీఆర్‌కు జ్ఞాపికను బహూకరించారు. ౹ాశీశ్రీ౪౫ఒఎంకులాలకు అతీతంగా జరిపే అద్భుతమైన పండుగ బోనాలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అమ్మకు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటామని తెలిపారు. కానీ సమైక్య రాష్ట్రంలో బోనాలను పట్టించుకోలేదని.. రాష్ట్ర పండుగ్గా గుర్తించలేదని గుర్తుచేశారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ బోనాలకు రాష్ట్ర పండుగ హోదా కల్పించారని అన్నారు. తెలంగాణ సాధించిందే ఆ తల్లి ఆశీస్సులతోనని కేసీఆర్ చెప్పారని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గుడికి రూ.25 కోట్ల నిధులు విడుదల చేశామని తెలిపారు. ఆలయ కమిటీలకు డబ్బులిచ్చి.. పండుగలను ఘనంగా నిర్వహించామని చెప్పారు.రాష్ట్రంలో వర్షాలు బాగా పడాలని తల్లికి మొక్కుతున్నామని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రం పచ్చగా ఉండాలని, రైతులు బాగుండాలని అమ్మను వేడుకున్నామని చెప్పారు.

## ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు స్టీమ్ రైస్ అందేలా ఏర్పాట్లు

పౌర సరఫరాల శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి తో పాటు శాఖ ఉన్నతాధికారులను వరుసగా కలిశారు. నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (ఎన్సీసీఫ్) ఎండీ శ్రీమతి అనీస్ జోసఫ్ గారిని కలిసి రాష్ట్రంలో 1000 "మీమార్ట్" ల ఏర్పాటుపై తగిన సహకారం కోరుతూ ఎంఓయూ చేసుకున్నారు. అనంతరం కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖ జాయింట్ సెక్రటరీ రవిశంకర్, పాలసీ అండ్ ఎఫ్సీఐ జాయింట్ సెక్రటరీ శిఖా గారిని కలిశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మనోహర్ సీఎంఆర్ సేకరణ, స్టీమ్ రైస్ పంపిణీ, మీ మార్టుల ప్రారంభం, రాష్ట్రం నుంచి విదేశాలకు ఎగుమతులు వంటి అనేక అంశాలను చర్చించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రంలోని 130 రైతు బజార్లు, 500 ప్రత్యేక పాయింట్ల ద్వారా తక్కువ ధరకే బియ్యం విక్రయాలను చేపడుతున్నవిషయాన్ని కేంద్ర మంత్రివర్యుల వద్ద ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి రావల్సిన అనుమతులు, సహకారం, పెండింగ్ నిధుల విషయాలను ప్రత్యేకంగా మంత్రివర్యుల ముందుంచారు. రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలు, 4 వేల వసతి గృహాల్లో శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో స్టీమ్ రైస్ వాడకం ద్వారా అందుతున్న నాణ్యమైన భోజనంపై సానుకూలత ఉందని, దీన్ని ప్రజాపంపిణీ వ్యవస్థకు అనుసంధానం చేసి పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని ఒక జిల్లాలో మొదలుపెట్టేలా అనుమతి ఇవ్వాలని కోరారు. దీనికి కేంద్ర మంత్రివర్యుల నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు. బియ్యం సంచులపై ఆర్ఎఫ్ఐడీ ను ముద్రించడం ద్వారా అక్రమ రవాణా అరికట్టడానికి దోహదపడుతుందని, దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో అమలు చేయడానికి అనుమతి ఇవ్వాలన్నారు. రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం అందిస్తే, ప్రజా పంపిణీలో మంచి ఫలితాలు ఉంటాయని, దీన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే పెండింగ్ ఉన్న నిధులను విడుదల చేయాలని కోరారు. అలాగే వివిధ అంశాలపై కేంద్ర మంత్రివర్యులతో సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. మంత్రి వెంట పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు , పౌర సరఫరాల సంస్థ ఎండీ ఢిల్లీరావు, తదితరులు ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖలో చేపడుతున్న సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కాకినాడలో ప్రజా పంపిణీ వ్యవస్థ(పీడీఎస్)లో స్టీమ్ రైస్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. అదనంగా 20 వేల మెట్రిక్ టన్నుల పార్బాయిల్డ్ ధాన్యం సేకరణకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 'మీ మార్ట్' కాన్సెప్ట్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతు బజార్లలో తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యాన్ని విక్రయించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు.ఏపీ వ్యాప్తంగా స్వర్ణ వెరైటీ బియ్యాన్ని కిలో రూ.40కు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. రేషన్ కార్డుదారులకు 500 గ్రాముల కందిపప్పు అందించే ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.281 కోట్ల నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ధాన్యం ట్రాకింగ్‌కు ఆర్ఎఫ్ఐడీ టెక్నాలజీని అమలు చేస్తున్నామని అన్నారు. డిజిటల్ వాలెట్ విధానం ద్వారా సబ్సిడీల పంపిణీకి పైలట్ ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెప్పారు.ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల కమిషన్ పెంపునకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని మంత్రి తెలిపారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: శిలకపల్లి రాంరెడ్డి



## బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి: ఉప్పల్ పోలీసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 02:- బోనాలు--2026 ఉత్సవాల నేపథ్యంలో ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోనాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఊరేగింపులు, ఘటాల రాకపోకలు, పోతరాజుల ప్రదర్శనలు, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాల్లో పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని సమావేశంలో సూచించారు. “భద్రత, సామరస్యం, భక్తి”తో బోనాల వేడుకలను విజయవంతం చేయాలని పోలీసులు పిలుపునిచ్చారు. ప్రదర్శనలు, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాల్లో పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని సమావేశంలో సూచించారు. “భద్రత, సామరస్యం, భక్తి”తో బోనాల వేడుకలను విజయవంతం చేయాలని పోలీసులు పిలుపునిచ్చారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి .

18 లక్షలు ఖర్చు చేసి 23 ఏళ్ల యువకున్ని బతికించిన మానవతావాది .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. నాంపల్లి మండలం ఫకీర్ పురానికి చెందిన ముదిగొండ యాదయ్య తండ్రి కృష్ణయ్య తీవ్ర అనారోగ్య సమస్యతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో జూబ్లీహిల్స్ అపోలోలో మెరుగైన చికిత్స అందించి ప్రాణం పోసిన ప్రాణదాత మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. పార్టీలకతీతంగా రాజ్ గోపాల్ రెడ్డి ప్రాణాలు నిలబెట్టుతున్నాడు . రాజ్ గోపాల్ రెడ్డి చేసిన సేవను జీవితాంతం గుర్తుంచుకుంటామని కుటుంబ సభ్యులు, ఇంత మంచి మానవత్వం ఉన్న వ్యక్తి మాకు ఎమ్మెల్యేగా ఉండడం మా అదృష్టం అంటూ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మద్యం సిండికేట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ జరపాలి

సిండికేట్ దందాను అరికట్టకపోతే ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం ముట్టడిస్తాం: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ హెచ్చరిక



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి) : లోకల్ గైడ్, ఆగస్టు 2 : కారేపల్లి మండలంతో పాటు వైరా నియోజకవర్గ వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా మద్యం సిండికేట్ దందా కొనసాగుతోందని, దీనిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంతో సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వైరా ఇన్‌చార్జి భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాల వద్ద మాత్రమే మద్యం విక్రయించాల్సి ఉండగా, గ్రామాలకు ఆటోలు, ట్రాలీలు, మోటార్‌సైకిళ్ల ద్వారా అక్రమంగా సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. మారుమూల గ్రామాల్లో బెల్ట్‌షాపులు పుట్టగొడుగుల్లా పెరిగిపోయాయని, వాటి కారణంగా యువత, విద్యార్థులు మద్యానికి బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ అధికారులు అక్రమ వ్యాపారాలను అరికట్టాల్సిన బాధ్యతను విస్మరించి, సిండికేట్ నిర్వాహకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. జిల్లాలో మద్యం వ్యాపారం పేరుతో వందల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని, దీనిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థతో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టం, పీసా చట్టాలు అమల్లో ఉన్న గిరిజన ప్రాంతాల్లో కూడా అక్రమ బెల్ట్‌షాపులు నిర్బంధం లేకుండా కొనసాగుతున్నాయని, గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ పరిస్థితుల వల్ల అనేక కుటుంబాలు ఆర్థిక, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని అక్రమ మద్యం సిండికేట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కూడా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని ముట్టడించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీవైఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు పాపారావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మంగన్న, ఈసం శ్రీను, గణేష్, ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబోడు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. ప్రైవేట్ ఎలక్ట్రీషన్ మృతి

### బైక్ అదుపుతప్పి కిందపడడంతో ఘటన -- మరో వ్యక్తికి తీవ్ర గాయాలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి) : లోకల్ గైడ్, ఆగస్టు 2 : కారేపల్లి మండలంలోని ఎర్రబోడు సమీపంలో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రబోడు గ్రామపంచాయతీ పరిధిలోని కోయగుంపుకు చెందిన వజ్జా సునీల్ (36), పాయం సాయితో కలిసి మోటార్ సైకిల్‌పై ముత్యాలగూడెం నుంచి ఎర్రబోడు మీదుగా కోయగుంపుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎర్రబోడు సమీపంలోని ప్రమాదకరమైన మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోయింది. ఈ ప్రమాదంలో వజ్జా సునీల్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాయం సాయిని స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుడు వజ్జా సునీల్ విద్యుత్ శాఖ సిబ్బందికి సహాయకారిగా ప్రైవేట్ ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన సునీల్ ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ప్రమాదం విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎర్రబోడు మూలమలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## ఆగస్టు నెలాఖరు నాటికి ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఒక్క వ్యాపార సంస్థ కూడా కొనసాగరాదు

కమిషనర్ బి. వంశీకృష్ణ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆదాయాన్ని పెంచడంతో పాటు చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా ఏ వ్యాపార సంస్థ కూడా కొనసాగకుండా చర్యలు చేపట్టాలని కమిషనర్ బి. వంశీకృష్ణ అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్ని వ్యాపార సంస్థలపై షాప్ టు షాప్ సర్వే నిర్వహించి, ట్రేడ్ లైసెన్స్ లేని సంస్థలను గుర్తించి వెంటనే లైసెన్స్ పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలను పాటించని సంస్థలపై తెలంగాణ మున్సిపాలిటీల చట్టం--2019 ప్రకారం నోటీసులు జారీ చేసి, అవసరమైతే సీజ్ చేయడం లేదా మూసివేయడం వంటి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆగస్టు నెలాఖరు నాటికి నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఏ వ్యాపార సంస్థ కూడా కొనసాగకూడదని స్పష్టం చేసిన కమిషనర్, ఈ కార్యక్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన సంబంధిత వార్డు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, ప్రతి వార్డు అధికారి తన పరిధిలో ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు, ఆస్తి పన్ను వసూళ్లు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, అక్రమ నిర్మాణాల నియంత్రణ మరియు ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, ప్రతి వార్డులో సమర్థవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయం పెంపు లక్ష్యంగా రెవెన్యూ వసూళ్లు మరియు ట్రేడ్ లైసెన్సుల జారీ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు.

## పులిమామిడి మాజీ సర్పంచ్ రెడ్డి చిత్రపటానికి అలుగుబెల్లి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసిన మంత్రి కోమటిరెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. నల్లగొండ కార్పొరేషన్ శాంతినగర్ లో ఇటీవల మృతి చెందిన మాజీ కౌన్సిలర్ అలుగుబెల్లి వనజాత భర్త, పులిమామిడి మాజీ సర్పంచ్ అలుగుబెల్లి వెంకట్ రెడ్డి చిత్రపటానికి ఆదివారం రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి వెంకటరెడ్డి , ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## కుమారి నీతి భరతనాట్య అరంగ్రేటం భారతీయ విద్యా భవన్ లో



హైదరాబాద్ జులై 02( లోకల్ గైడ్ ప్రతినిధి)హైదరాబాద్‌లోని భారతీయ విద్యా భవన్‌లో శనివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో కుమారి నీతి భరతనాట్య అరంగేట్రం అత్యంత వైభవంగా జరిగింది. కళాభిమానులు, ప్రముఖులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో నీతి తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించి ప్రశంసలు అందుకుంది. సుకన్య, శేషగిరిరావు రౌదూర్‌ల మనవరాలు, జాహ్నవి, శ్రీనివాస్ రౌదూర్‌ల కుమార్తె అయిన నీతి ప్రస్తుతం లండన్‌లో నివసిస్తోంది. ఆమె హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ పరిపాలనా ట్రిబ్యునల్ మాజీ న్యాయమూర్తి సుధీంద్ర కులకర్ణి మనవరాలు. కేవలం ఐదేళ్ల వయసులోనే భరతనాట్య సాధన ప్రారంభించిన నీతి తొలి శిక్షణను అమెరికాలోని డల్లాస్‌లో జనని గోపాలకృష్ణన్ వద్ద పొందింది. అనంతరం హైదరాబాద్‌లో ఆకాంక్ష తాడపత్రి వద్ద సాధన కొనసాగించి, తర్వాత లండన్‌లో ప్రముఖ గురువు ఉషా రాఘవన్ మార్గదర్శకత్వంలో ఉన్నత శిక్షణ పొందింది. ఆమె అందించిన శిక్షణ, ప్రోత్సాహమే ఈ అరంగేట్ర విజయానికి ప్రధాన బలంగా నిలిచింది. భరతనాట్యంతో పాటు నీతి లండన్‌లోని సిల్వియా యంగ్ థియేటర్ స్కూల్‌లో నటన, గానం, జాజ్, బ్యాలెట్, టాప్ తదితర నృత్య కళారూపాల్లో కూడా శిక్షణ పొందుతోంది. కళల పట్ల ఉన్న అపారమైన అభిరుచితో బీబీసీ రేడియో అవార్డు గెలుచుకున్న నిర్మాణ కార్యక్రమంలోనూ భాగస్వామ్యమైంది. గాత్ర కళాకారిణిగా అనేక వేదికలపై తన ప్రతిభను చాటుకుంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని శ్రీలంక హై కమిషన్, యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంట్, హైదరాబాద్‌లోని స్వచ్ఛ ఆఫ్ ఈక్వాలిటీ వంటి ప్రతిష్ఠాత్మక వేదికలపై కూడా ఆమె నృత్య ప్రదర్శనలు చేశారు.

## బీసీ ఉద్యోగుల సంక్షేమానికి డా. దేశబోయిన రమ సేవలు చిరస్మరణీయం




కుత్బుల్లాపూర్ ఆగస్టు 02( లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. దేశబోయిన రమ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. బీసీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, పదోన్నతులు, సేవా సమస్యల పరిష్కారం కోసం ఆమె నిరంతరం కృషి చేస్తున్నారని పలువురు కొనియాడారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కార మార్గాలను అన్వేషించడంలో డా. రమ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యోగుల్లో చైతన్యం కల్పిస్తూ సంఘాన్ని బలోపేతం చేయడంలో ఆమె సేవలు విశేషమని అభినందించారు. జన్మదిన సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, సమాజ సేవతో పాటు బీసీ ఉద్యోగులఅభ్యున్నతికిఆమెచేస్తున్నకృషిఆదర్శప్రాయమని కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా అదే సేవాస్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని డా. దేశబోయిన రమకు శుభాకాంక్షలు తెలిపారు.

## స్వంత వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే ...

### ---- వ్యవసాయం -పశు పోషణపై ప్రత్యేక శ్రద్ధ.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 2:కొద్ది పాటి సమయం దొరికినా తన వ్యవసాయ క్షేత్రం లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వాలిపోతారు. ఓవైపు ఎమ్మెల్యేగా సమర్థవంతమైన పాలన చేస్తూ మరో వైపు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూనే తన స్వంత వ్యవసాయ పొలంలో వివిధ రకాల చక్కబెడుతూ పరిశీలిస్తుంటారు. ఆదివారం వనపర్తికి సమీపంలో ఉన్న తన వ్యవసాయ పొలంకు ఎమ్మెల్యే వెళ్లారు. వ్యవసాయంపై కూడా ప్రత్యేక దృష్టి సారించడం అలవాటుగా మార్చుకున్నారు. అక్కడ చేపడుతున్న వ్యవసాయ కార్యకలాపాలను ఆయన పరిశీలించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా ఆయిల్ పామ్ సాగు ఏర్పాటు చేయనున్న పొలాన్ని పరిశీలించి, భూసార పరిస్థితులు, సాగుకు అనుకూలత, చేపట్టాల్సిన ఏర్పాట్లపై సిబ్బందితో చర్చించారు. అనంతరం ఎంతో ప్రేమగా పెంచుకుంటున్న ఆవుల వద్దకు వెళ్లి స్వయంగా అరటిపండ్లు తినిపించారు. వాటి ఆరోగ్య పరిస్థితి, పోషకాహారం, సంరక్షణ విధానాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పశువుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సమయానికి మేత, పోషకాహారం, తాగునీరు, వైద్య పరీక్షలు అందేలా చూడాలని ఆయన సూచించారు. వ్యవసాయ క్షేత్రంలో ప్రతి పనిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, పశువుల సంరక్షణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆయన సూచించారు.

## ఆగస్టు 9 వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే బీసీల న్యాయ పోరాట సభను విజయవంతం చేయండి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్.బీసీల హక్కుల , డిమాండ్ల సాధనకై బీసీఇంటలెక్చువల్స్ ఫోరం (బీసీఐఎఫ్) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 9 న నల్లగొండ జిల్లా కేంద్రంలోని జి.ఎల్ .గార్డెన్స్ నందు నిర్వహించనున్న “సామాజిక న్యాయ పోరాట సభ” ను విజయవంతం చేయాలని ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్ కోరారు. ఈ సభకు ముఖ్య అతిథిగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ కలెక్టర్ టి. చిరంజీవులు హాజరు కానున్నారని ఆయన అన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్ లో గల మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద వివిధ బీసీ, ఎస్సీ సంఘాలతో కలిసి “సామాజిక న్యాయ పోరాట సభ” గోడపత్రిక(పోస్టరు) మరియు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల హక్కుల సాధన కోసం విశ్రాంత ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ద్వారా పోరాటం చేస్తున్నారని, బీసీలలో చైతన్యానికి కృషి చేస్తున్నారని అన్నారు. కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును వెంటనే రాష్ట్రపతి ఆమోదంతో రాజ్యాంగంలోని 9 వ షెడ్యూలులో చేర్చాలని, చట్టసభలైన లోక్ సభ, శాసనసభలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, తెలంగాణలో స్వతంత్ర కమీషన్ వేసి ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను పునః సమీక్షించాలని కోరారు . బీసీల జనాభా దామాషా ప్రకారం కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు చేయాలని, బీసీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకువచ్చి సమర్థవంతంగా అమలుచేయాలని, బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలుచేయాలని, జాతీయ కులగణనలో ప్రతి కుటుంబానికి ఒక యూనిక్ నెంబర్ ఇవ్వాలని, హైకోర్టు, సుప్రీమ్ కోర్టుతో సహా ఉన్నత న్యాయ వ్యవస్థలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాతినిధ్యం/రిజర్వేషన్ కల్పించాలని, విద్యార్థుల స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్సుమెంట్స్ సమస్యలను పరిష్కరించాలని తదితర డిమాండ్లతో నిర్వహించే “సామాజిక న్యాయ పోరాట సభకు” జిల్లాలోని బీసీ, ఎస్సీ , ఎస్టీ సంఘాల నాయకులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, ఉద్యోగులు, యువత, విద్యార్థులు పెద్దయెత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్లు గుండెబోయిన జానయ్య యాదవ్, చామల చంద్రశేఖర్, బీసీఐఎఫ్ స్టేట్ యువజన విభాగం ఇంచార్జ్ మావిండ్ల లింగేష్ యాదవ్, పలువురు బీసీ మరియు ఎస్సీ సంఘాల నాయకులు గుండెబోయిన లింగయ్య యాదవ్, మిర్యాల యాదగిరి, నల్లా సోమమల్లయ్య, దుదుకు లక్ష్మీనారాయణ, కొంపెల్లి భిక్షపతి, కొన్నె శంకర్ గౌడ్, బోనగిరి దేవేందర్, అయితగోని జనార్దన్ గౌడ్, పందుల సైదులు, కొప్పు రాంబాబు, ఆనందపు ఆదినారాయణ, నిమ్మనగోటి జనార్ధన్, శిరసవాడ చంద్రం, తరాల పరమేశ్ యాదవ్, జనగాం వెంకన్న గౌడ్, వైద్యుల యాదగిరి, నిమ్మనగోటి వెంకటరమణ, లక్ష్మయ్య, వనం లక్ష్మీపతి, అద్దంకి సునీల్ కుమార్, వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, చిట్టబోయిన లింగయ్య, చింతకాయల పుల్లయ్య, శివ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల ధాన్యం మాయం.!!

--- విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో వెలుగు చూసిన అక్రమాలు .

--- రహస్యంగా ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలింపు.!

--- పెద్దమందడి శివారులోని మిల్లు ధాన్యంఎక్కడమ్మేశారో.!?

---- రేషన్ బియ్యం సీఎంఆర్ కింది ఇస్తున్నట్లు సమాచారం..

--- అధికారుల అండదండలతో ధాన్యం దందా ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 2:ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కొందరు రైస్ మిల్లర్స్ పక్కదారి పట్టిస్తున్నారు. ఇచ్చిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి ఇవ్వాల్సి




ఉండగా...రూ. కోట్ల ధాన్యాన్ని కొల్లగొడుతున్నారు. రైస్ మిల్లులో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా.. దొడ్డి దారిన ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రాష్ట్ర విజిలెన్స్ అధికారులు,పౌర సరఫరాల శాఖ అధికారులు సమన్వయ లోపంతో రైస్ మిలర్లు ధాన్యం దొడ్డి దారిన తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు.

### ----- రూ. కోట్ల ధాన్యం మాయం.!?

ప్రభుత్వం రైతుల నుంచి సేకరించి ధాన్యాన్ని కొందరు రైస్ మిల్లర్లు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ పక్క దారి పట్టిస్తున్నారు. జిల్లాలో ఉన్న మిల్లులపై రాష్ట్ర విజిలెన్స్ అధికారులు చేసిన దాడుల్లో రూ.కోట్ల విలువైన ధాన్యం మాయమైనట్టు తెలుస్తుంది. మిల్లులకు కేటాయించిన ధాన్యానికి, వారి వద్ద ఉన్న నిల్వలకు భారీగా వ్యత్యాసం కనిపిస్తుంది. ఆర్ఆర్ యాక్టు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్న మిల్లర్ల తీరు మారడం లేదు. అక్రమాలకు రుచి మరిగిన కొందరు మిల్లర్లు ధాన్యంతో సొంత వ్యాపారానికి తెర లేపుతున్నారు. మరాడిశీచేందుకు ఇచ్చిన ధాన్యాన్ని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ధాన్యాన్ని మరాడించి బియ్యాన్ని ఇవ్వకుండా... రేషన్ దుకాణం నుంచి, రేషన్ బియ్యం తినని వారి నుంచి సేకరించి సీఎంఆర్ కింద ఇస్తున్నట్లు తెలుస్తుంది. ఈ దందా కొందరు అధికారుల కనుసన్నల్లో రహస్యంగా జరుగుతుంది. జులై 25, 28న పెబ్బేరు లోని సాయి గోపాల బియ్యం మిల్లు, గోదాముల్లో తనిఖీ చేయగా..2022-23 యాసంగికి చెందిన 1.17లక్షల బస్తాల వ్యత్యాసం ఉందని గుర్తించారు. వీటి విలువ రూ. 10.49 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అలాగే జూన్ 09న కొత్తకోటలోని సాంబశివ ఆగ్రో ఇండస్ట్రీస్ లో రూ. 3.92కోట్ల విలువైన 1018 టన్నుల ధాన్యం పక్కదారి పట్టిందని అధికారులు గుర్తించారు. జనవరిలో ఖిల్లా ఘణపురం మండలం సింధు ఇండస్ట్రీస్ మిల్లులో 806.960టన్నుల ధాన్యం కొరత ఉన్నట్లు తేలింది. వీటి విలువ రూ. 2.86కోట్లు ఉందని అధికారులు అంచనా వేశారు.

### --- ఆ మిల్లుకిచ్చిన ధాన్యం ఏమైంది..?

ప్రభుత్వం అప్పగించిన కోట్ల రూపాయల విలువైన ధాన్యం ఏమైంది? పేదలకు అందాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రభుత్వానికి ఎందుకు చేరలేదు? వనపర్తి జిల్లాలోని ఓ రైస్ మిల్లు వ్యవహారంలో ఇప్పుడు ఈ ప్రశ్నలే తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కేటాయించిన ధాన్యానికి, ప్రభుత్వానికి ఇచ్చిన సీఎంఆర్ బియ్యానికి నడుమ భారీ వ్యత్యాసం ఉండటంతో ధాన్యం పక్కదారి పట్టిందా అనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. పెద్దమందడి మండలంలోని మణిగిల్ల శివారులోని ఓ రైస్ మిల్లుకు ప్రభుత్వం 1,489.600 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించింది. దీనికి 998.032 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 28.614 మెట్రిక్ టన్నులు మాత్రమే అప్పగించారు. ఇంకా 969.418 మెట్రిక్ టన్నుల బియ్యం పెండింగ్‌లో ఉంది. మొత్తం 34 ఏసీకేలు (డెలివరీలు) పూర్తి చేయాల్సి ఉండగా, కేవలం ఒక్క ఏసీకే మాత్రమే పూర్తయి, 33ఏసీకేలు పెండింగ్‌లో పడిపోవడం పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణ లోపానికి అద్దం పడుతోంది. దీనిపై జిల్లా ఇంచార్జి పౌరసరఫరాల అధికారి ఆంజనేయులును వివరణ....కోరగా, పెబ్బేరు మిల్లులో రాష్ట్ర విజిలెన్స్ అధికారులు తనిఖీలు చెప్పటం జరిగింది..విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే మణిగిల్ల మిల్లు గురించి మా దృష్టికి వచ్చింది ..వాటిపై విచారణ చేస్తాం.

# శ్రీ కృష్ణ పాల పోచమ్మ తల్లి బోనాల మహోత్సవంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు



ఖమ్మం జిల్లా, వైరా : లోకల్ గైడ్, ఆగస్టు 2: వైరా పట్టణంలోని ద్వారక నగర్‌లో ద్వారక నగర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన శ్రీ కృష్ణ పాల పోచమ్మ తల్లి బోనాల పండుగ భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం



ఆయన భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ద్వారక నగర్ యూత్ సభ్యులు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ బోనాలు, డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, ఖమ్మం జిల్లా డాక్టర్ సెల్స్ అధ్యక్షుడు కాపా మురళీకృష్ణ, 18 వ వార్డు కౌన్సిలర్ గోరింట్ల సులోచన, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ విగ్నేష్ నాయక్ ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీలం చంద్రశేఖర్ రెడ్డి, వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు, వైరా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ పుల్లయ్య, ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, 14 వ వార్డు కౌన్సిలర్ ధీరావత్ వెంకటేశ్వర్లు,ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం, డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, గోరంట్ల పిచ్చారావు ,కర్నాటి హనుమంతరావు, తెల్లూరి వీరయ్య ,కంభంపాటి సత్యనారాయణ, బొడ్డు కృష్ణయ్య, దేవరకొండ శీను, , ఒకటో వార్డు అధ్యక్షుడు బుడిగి వెంకన్న, తోటకూర శ్రీకాంత్, ఉయ్యూరు నాగేశ్వరావు, నిర్వహణ కమిటీ సభ్యులు తోటకూర గోపి ,తోటకూర వీరబాబు ,ఏదునూరు శీను, వాడపల్లి రామారావు, చీమల రాకేష్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి తలసేమియా బాధిత చిన్నారుల కోసం కడ్తాల్ లో మెగా రక్తదాన శిబిరం విజయవంతం



కడ్తాల్ ఆగస్ట్ 2 : లోకల్ గైడ్ ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ పట్టణంలో ఫ్రెండ్స్ ఫర్ లైఫ్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్త దాన శిబిరాన్ని వ్యవస్థాపకులు ... ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి యువత యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. ... తలసేమియా బాధితులు 15 నుండి 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాల్సిందని ... "ప్రాణదాతలు కండి" అని పిలుపునిచ్చారు. 60 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫర్ లైఫ్ కార్యకర్తలు, ... తదితరులు పాల్గొన్నారు.

# గండికోట బాలయ్య కుటుంబానికి అండగా రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్

10,000 ఆర్థిక సాయం అందించిన జర్పుల దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్



కడ్తాల్ ఆగస్ట్ 2 లోకల్ గైడ్ రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో శనివారం గండికోట బాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ మరియు కడ్తాల్



మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. జర్పుల దశరథ్ నాయక్ ట్రస్ట్ ద్వారా 5,000, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5,000, ఆర్థిక సాయం మృతిని కుటుంబానికి అందించారు. మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపిన వారు, "ఏలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లప్పుడూ ముందుంటాము" అని భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో అండగా నిలిచినందుకు జర్పుల దశరథ్ నాయక్, ఆనంద్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ... తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి కి ఉత్తమ ర్యాంకులు



ఖమ్మం ఆగస్టు2,: లోకల్ గైడ్:నీట్ రాష్ట్రస్థాయి ర్యాంకులు తమ విద్యార్థులు ఓపెన్ క్యాటగిరీలు సత్తా చాటారని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, ... తెలిపారు. ఎస్ గిరీష్ రెడ్డి ఓపెన్ క్యాటగిరి లో 100సాధించగా, జి ఎల్ ఎస్ మైత్రి 683, సామ్య సమ్మర్, 3,661, జి వినీత్ 5,187, ఎం కరుణశ్రీ 5,366, బి జోష్న 6,359, ర్యాంకులు సాధించారన్నారు వీరిని డైరెక్టర్ ... అభినందించారు ...

# ఘనంగా బిజెపి నాయకుడు పోతుగంటి మహేష్,జన్మదిన వేడుకలు



కడ్తాల్ ఆగస్ట్ 2లోకల్ గైడ్ రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్ స్టాప్ ఆవరణలో బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు బీజేవైఎం పబ్లిక్ సిటీ సెల్ కన్వీనర్ పోతగంటి మహేష్ జన్మదిన వేడుకలు బిజెపి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు.

# డి పి ఆర్ ఓ కార్యాలయ రికార్డు అసిస్టెంట్ యాదన్నకు ఘన వీడ్కోలు .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.జిల్లా ప్రజా సంబంధాల అధికారి కార్యాలయంలో 31 సంవత్సరాల పాటు రికార్డు అసిస్టెంట్‌గా సేవలందించిన యాదన్న పదవీ విరమణ సందర్భంగా ఆదివారం అక్షర గార్డెన్ లో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ... ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ కార్యాలయ సిబ్బంది, జర్నలిస్టులు, సన్నిహితులు పాల్గొని యాదన్నకు భావోద్వేగ వీడ్కోలు పలికారు.

# నికార్సైన కమ్యూనిస్టు ఎర్రబెల్లి లక్ష్మయ్య ఆశయాలు చిరస్మరణీయం

-- ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాంతం పోరాడిన నాయకుడు: సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 2 :ప్రజా సమస్యల పరిష్కారానికి తన జీవితాన్ని అంకితం చేసి, చివరి శ్వాస వరకు ఎర్రజెండా సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన నికార్సైన కమ్యూనిస్టు నాయకుడు ఎర్రబెల్లి లక్ష్మయ్య అని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ... ఈ కార్యక్రమంలో ... తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 జైలు బరో ను జయప్రదం చేయండి

సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సిద్దె పుల్లయ్య



కొనిజర్ల, ఆగస్టు 2, లోకల్ గైడ్,కొనిజర్ల మండలం రామ నర్సయ్య నగర్ గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొనిజర్ల మండల కమిటీ . వద్దే సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సిద్దెపుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ ... ఆగస్టు 10 నిర్వహించే జైలు బరువు కార్యక్రమాన్ని ... జయప్రదం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ... తదితరులు పాల్గొన్నారు

# వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక లక్ష్యం.

తెలంగాణ బ్రాహ్మణ సౌభ్రాతృత్వంతో పాటు

తెలంగాణ బహుజన సంక్షేమం కోసం

తెలంగాణ బ్రాహ్మణులు అంతా కలిసి పనిచేయాలి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. పాలకుర్తి సోమనాథుడు, పోతనామాత్యుడు, కాళోజీ చాకలి ఐలమ్మ, ప్రొఫెసర్ జయశంకర్ లాంటివారు జన్మించిన పోరుగడ్డ ... తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ... ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు1. డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ ,2. డాక్టర్ విజయభాను సుధాకర్ ,3. పోచంపల్లి రమణారావు ,4. అవునూరి రమణారావు, 5. చక్రం నరసింహారావు ,6. పోలేటి లక్ష్మణాచార్యులు, 7. రామకృష్ణాచార్యులు ,8. ఒలేటి వెంకటాచార్యులు ,9. పోలంపల్లి రమణ శర్మ, 10. పద్మజ ,11. శ్రీలత వక్కలూ పాల్గొన్నారు సమావేశ వందనంతో పైగా తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారులు తొర్రూరు సమావేశంలో హాజరయ్యారు

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బిలకమర్రి రాంరెడ్డి



# మునుగోడు లో కంటి విప్లవం.

## 15 ఉచిత కంటి వైద్య శిబిరాలు, 11654 మందికి కంటి పరీక్షలు,2490 మందికి

కంటి ఆపరేషన్లు, 5272 మందికి కండ్లజోళ్ల పంపిణీ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా నిరుపేద వృద్ధుల కండ్లలో వెలుగులు నింపుతున్నకోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .మునుగోడు నియోజకవర్గంలో కంటి విప్లవం కొనసాగుతోంది..నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాధపడొద్దని, ప్రతి ఒక్కరికి కంటి సమస్య లేకుండా చేయించి నాణ్యమైన చూపును అందించాలనే ముందుచూపుతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు.. దాంట్లో భాగంగానే ఆదివారం 16 వ, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు లోని క్యాంపు కార్యాలయం ఆవరణలో నిర్వహించారు.కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మునుగోడు నియోజకవర్గ ముఖ్యనాయకులు ఈ 16వ, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంబించారు .ఇప్పటివరకు 15 విడతలుగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 11654 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2490 మంది కి కంటి ఆపరేషన్లు పూర్తిచేసి 5272 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. మునుగోడు మండల ప్రజలకు మునుగోడు లో నిర్వహించి న మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, 2వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడు లో నిర్వహించిన 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి, నాంపల్లి మండలప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 4వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన 5వ, విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి, చూండురు మండల ప్రజలకు చండూరు మండలం బంగారి గడ్డలో నిర్వహించిన 6వ, విడత వైద్యశిబిరంలో 198 మందికి, ఘట్టుప్పల్ మండల కేంద్రంలో ఘట్టుప్పల్ మండల ప్రజలకు నిర్వహించిన 7వ విడత వైద్య శిబిరంలో 65 మందికి, నారాయణ్ పూర్ మండలంలో నిర్వహించిన 8 వ, విడత వైద్య శిబిరంలో 132 మందికి, చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన 9వ, విడత వైద్య శిబిరంలో 82 మందికి, చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన 10వ, విడత వైద్య శిబిరంలో 160 మందికి, మునుగోడు లో మునుగోడు, ఘట్టుప్పల్ మండలాల ప్రజలకు నిర్వహించిన 11వ, విడత వైద్య శిబిరంలో 257 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయం ఆవరణలో చూండరు మున్సిపాలిటీ చండూరు మండల ప్రజలకు నిర్వహించిన 12 వ, విడత వైద్య శిబిరంలో 223 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయ ఆవరణలో నాంపల్లి మండల ప్రజలకు నిర్వహించిన 13 వ, వైద్య శిబిరంలో 228 మందికి, మరి గూడ మండల కేంద్రంలో మర్రిగూడ మండల ప్రజలకు నిర్వహించిన 14వ విడత వైద్య శిబిరంలో 127 మందికి, చౌటుప్పల్ లో చౌటుప్పల్ మండల, పట్టణ ప్రజలకు నిర్వహించిన 15 విడత వైద్య శిబిరంలో 1210 మందికి కంటి పరీక్షలు జరిపి 165 మందికి కంటి ఆపరేషన్లను పూర్తి చేశారు.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, ప్రతి తండ్రి కి పెద్దకొడుకుగా మారి కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు.ఆ ప్రణాళికలో భాగంగానే 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు. దాంట్లో భాగంగానే ఆదివారం 16వ. విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ఈ శిబిరంలో 415 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 157 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు..ఆపరేషన్లకు ఎంపికైన వారి హైదరాబాద్ నానక్ రాంగూడ లోని శంకరా కంటి ఆసుపత్రికి శస్త్ర చికిత్సకు పంపించారు.తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

# బండోనిగుడలో హై మాస్ట్ లైట్స్ ప్రారంభోత్సవం

## ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## సొంత నిధులతో మూడు హై మాస్ట్ లైట్స్ ఏర్పాటు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )నందిగామ మండలం బండోనిగుడలో గ్రామంలో రెండు మరియు తుక్యా నాయక్ తండాలో ఒకటి మొత్తం మూడు హై మాస్ట్ లైట్లను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శనివారం రాత్రి నవీన్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆయన తన సొంత ఖర్చులతో మూడు హై మాస్ట్ లైట్లను ఇక్కడ ఏర్పాటు చేయించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ మామిళ విట్టల్,బండోనిగూడ సర్పంచ్ జెట్ట కుమార్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,ఉపసర్పంచ్ మెగవత్ రాము నాయక్,నర్సపగూడ ఉపసర్పంచ్ సిద్దయ్య,మాజీ ఉపసర్పంచ్ శేఖర్,బీఆర్ఎస్ నాయకులు బండ మల్లేష్,సాములయ్య, బండి మల్లేష్,జంగిలి కుమార్,బంటారం మల్లేష్ గౌడ్,అశోక్,గుండాల శ్రీను,బండోనిగూడ వార్డు సభ్యులు జలగూడెం శ్రీశైలం,బాగోల కుమార్,పట్నం రత్నం,జలగూడెం మహేందర్ గ్రామస్తులు బండ నరసింహ, ఇంటెంక అనంతయ్య, కసేరం మల్లేష్, పట్నం బలరాజ్, జెట్టా ఆర్.కె,మేగావత్ రవి, జె. శ్రీనివాస్, అత్తిన బలరాజ్,బండ రవి, జెట్టా మహేందర్,బండ కుమార్, బండ మల్లేష్, బండ శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం

## పోరాడిన తేజావత్ రామదాసుకు కన్నీటి నివాళులు

-- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి వార్డులో సీపీఎం నాయకుల నివాళి : వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

ప్రజా ఉద్యమాల్లో చిరస్మరణీయుడిగా నిలిచే నాయకుడు

: సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి) : లోకల్ గైడ్, ఆగస్టు 2 : మాదారం డోలమైట్ ఉద్యోగి, సీఐటీయూ యూనియన్ వర్కింగ్ సెక్రటరీ తేజావత్ రామదాసుకు సీఐటీయూ నాయకులు, కార్మికులు, కుటుంబ సభ్యులు ఘనంగా నివాళు లర్పించారు. శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మంగళ్ తండాకు చెందిన రామదాసు భౌతికకాయానికి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి వార్డులో సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామదాసు భౌతికకాయంపై సీఐటీయూ జెండా కప్పి పార్టీ నాయకులు తుది వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన అంకితభావం గల నాయకుడిగా తేజావత్ రామదాసు గుర్తుండిపోతారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో, అలాగే డెవలప్‌మెంట్ పేరుతో మంగళ్ తండాలకు రావాల్సిన నిధులు, అభివృద్ధి పనుల కోసం నిర్వహించిన పోరాటాల్లో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.కార్మికుల హక్కులు, సంక్షేమ చట్టాల అమలు కోసం రామదాసు చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రజా సమస్యలపై నిత్యం స్పందిస్తూ ప్రజా ఉద్యమాల్లో ముందుండే నాయకుడిని కోల్పోవడం సీఐటీయూ ఉద్యమానికే కాక కార్మిక వర్గానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ సీనియర్ నాయకులు తుమ్మోజు రామ్మూర్తి, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జి. వెంకన్న, జి. నరసింహారావు, రాంబాబు, వీరన్న, శ్యామ్‌లాల్, ఇతర కార్మికులు, కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తేజావత్ రామదాసుకు ఘనంగా నివాళులర్పించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం కార్యదర్శిగా నీలా రవీందర్ నియామకం



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా షాద్నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ యువ నాయకులు నీలా రవీందర్ నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల ఆర్యవైశ్య సంఘం వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.?ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పదవిని అలంకరించేందుకు అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కల్వకుర్తి లక్ష్మీనారాయణ కి మరియు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ కు నీలా రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలిపారు.

### సుదీర్ఘ సామాజిక, సేవా ప్రస్థానం:

నీలా రవీందర్ గత దశాబ్ద కాలానికి పైగా వివిధ సేవా, సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ వస్తున్నారు.2010: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కార్యవర్గ సభ్యుడిగా తొలిసారిగా బాధ్యతలు చేపట్టి సంఘం బలోపేతానికి కృషి చేశారు.2017: షాద్నగర్ వాసవి క్లబ్ మరియు2024 రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారిగా బాధ్యతలు నిర్వర్తించి, ఆర్థిక నిర్వహణలోనూ, సేవా కార్యకలాపాలలోనూ తనదైన ముద్ర వేసారు.?మరియు అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్న ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం తాజాగా అత్యంత కీలకమైన రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి బాధ్యతలను అప్పగించింది.

### అభినందనల వెల్లువ:

రాష్ట్ర కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసిన నీల రవీందర్‌ను పలువురు రాజకీయ, సామాజిక, కుల సంఘాల ప్రముఖులు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు ఘనంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, సమాజానికి మరింత సేవనందించాలని ఆకాంక్షించారు. ఈ నియామకం ద్వారా షాద్నగర్ ప్రాంతానికి రాష్ట్ర స్థాయిలో మరోసారి ప్రాతినిధ్యం దక్కడం పట్ల స్థానిక ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ ఓబీసీ మహాసభను విజవంతం చెయ్యండి.

ఆగస్టు 7న, బెంగుళూరులో జాతీయ ఓబీసీ 11వ, మహాసభ.

వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు02(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,బీసీలకు చట్ట సభలో 50% రిజర్వేషన్ కల్పించాలని ఆగస్టు 7న బెంగళూరులో జరిగే 11వ, జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హన్మకొండ నక్కలగుట్ట హరిత హోటల్ నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్బంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 7న, అఖిల భారత జాతీయ ఓబీసీ ఆధ్వర్యంలో బెంగళూరులో జరిగే 11వ ఓబీసీ మహాసభ కు వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో బీసీ కులాలకు చెందిన విద్యార్థులు యువకులు, మహిళలు, బీసీ ఉద్యోగస్తులు, బీసీ ముఖ్య ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. జనాభాలో ఉన్న దాదాపు 60 శాతం బీసీలు అనేక సం.ల నుండి పోరాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ డిమాండ్ లను నెరవేర్చడం లేదని అన్నారు. చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగనణలో బీసీ కులగణన చేపట్టాలి, కేంద్రం లో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులు, మహిళా బిల్లు లో బీసీ మహిళలకు సబ్ కోటా, బీసీ ఉద్యోగస్థులకు ప్రమోషన్లలో రిజర్వేషన్, బీసీ క్రిమిలేయర్ రద్దు, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయడం తదితర డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 7న, బెంగుళూరు డాక్టర్ మన్మోహన్ సింగ్ సిటీ యూనివర్సిటీ వేదిక గా, కేంద్ర ప్రభుత్వలను నిలదీయడం జరుగుతుందని అన్నారు. ఈ జాతీయ ఓబీసీ మహాసభకు దేశం లోని 36 రాష్ట్రల నుండి దాదాపు 20వేల మంది బీసీ లు హాజరు కానున్నారని, వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్ తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, దొడ్డపల్లి రఘుపతి, తమ్మేల శోభరాణి, మాధం పద్మజ దేవి, సుశీల, తెల్ల సుగుణ, కిషోర్, అంబాల రవి పటేల్, అరేగంటి నాగరాజు, వేముల మహేందర్ గౌడ్, తంగళ్లపెల్లి రమేష్, దాడి రమేష్ యాదవ్, కోలా ప్రతాప్ గౌడ్, అమరావది సారంగపాణి, శనిగరపు సుమన్, చాగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని కోల్పోయిన అఖిలకు మాజీ మంత్రి హరీష్ రావు అభయం

పేద విద్యార్థిని డాక్టర్ చేయడమే లక్ష్యం.. అఖిలకు హరీష్ రావు చేయూత



సిద్ధిపేట, ఆగస్టు 2(లోకల్ గైడ్):సిద్ధిపేటకు చెందిన నిరుపేద విద్యార్థిని మద్దూరి అఖిల వైద్య విద్యకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అండగా నిలిచారు. తండ్రిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అఖిల నీట్ పరీక్షలో 720 మార్కులకు 453 మార్కులు సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించే అవకాశాన్ని పొందింది.ఈ విషయం తెలుసుకున్న హరీష్ రావు అఖిల, ఆమె తల్లి రేణుకను తన నివాసానికి ఆహ్వానించి ఆత్మీయంగా భోజనం పెట్టి, “ఎక్కడ ఎంబీబీఎస్ సీటు వచ్చినా పూర్తి ఫీజు నేనే భరిస్తాను. నువ్వు డాక్టర్ అయ్యే వరకు నీ చదువు బాధ్యత నాది” అని భరోసా ఇచ్చారు.అఖిల తండ్రి మరణం తర్వాత కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు మెరీడియన్ విద్యాసంస్థల్లో చదివేలా సహకరించిన హరీష్ రావు, ప్రస్తుతం వైద్య విద్యకు కూడా అండగా నిలవడం పట్ల కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అఖిల చెల్లెలు దీపిక చదువుకు కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రతిభకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే సంకల్పంతో హరీష్ రావు మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారని పలువురు అభిప్రాయపడ్డారు.

# నేవూరి ధర్మేందర్ రెడ్డి జన్మదిన సందర్బంగా రోగులకు పండ్లు బ్రేడ్ పంపిణి వృద్దులకు పండ్ల పంపిణి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.మలిదశ తెలంగాణ ఉద్యమ నేత ఉస్మానియా ముద్దు బిడ్డ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి జన్మదిన సందర్బంగా యాదాద్రి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలో దాసరి తిరుమలేష్ ఆధ్వర్యంలో రోగులకు మోత్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హాస్పటల్లో వృద్ధులకు పండ్లు, బ్రేడ్ పంపిణి కార్యక్రమం ఏర్పాటు చెయ్యగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మోత్కూర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు జంగ శ్రీను రోగులకు పండ్లు



బ్రేడ్ ప్యాకెట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చేతరాశి వెంకన్న అన్నందాసు విద్య సాగర్, జిట్ట సాయికుమార్,దాసరి నరేష్,గుగ్గిళ్ళ కృష్ణ, కందుకూరి యాదగిరి,అజయ్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిలో సామాజిక సమస్యల విశ్లేషణ

మానవ హక్కుల వేదిక పుస్తకావిష్కరణ సభలో రాజ్యాంగ విశ్లేషకురాలు.. కల్పన కన్నభిరాన్




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు02(లోకల్ గైడ్ న్యూస్):ఆదివారం రోజున హనుమకొండలోని ప్రెస్ క్లబ్ సెమినార్ హాల్లో జరిగిన పుస్తకావిష్కరణ సభలో మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు ఎస్ జీవన్ కుమార్ రచించిన వీధి బతుకులు విస్థాపనలు, సజీవ స్మృతులు అనే పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్త కల్పన కన్నబిరాన్ పాల్గొని జీవన్ కుమార్ రచించిన రెండు పుస్తకాల్లోని హక్కుల సమస్యలన్నీ రాజ్యాంగ స్ఫూర్తి ని విస్తృత పరిధిలో వ్యాఖ్యానించినట్టుగా ఉన్నాయని అన్నారు. గత దశాబ్ద కాలంగా దేశంలో రాజ్యాంగ సంస్థలన్నీ తమ స్వతంత్రతను కోల్పోతున్నాయని అన్నారు.విశ్వవిద్యాలయాల్లో కూడా కేంద్ర ప్రభుత్వం ఒక పథకం ప్రకారం కుల సమస్య, సామాజిక అణచివేత, స్త్రీ పురుష వివక్ష, మైనార్టీ మతస్థుల సమస్యలు మొదలు అంశాల పైన పరిశోధనలకు అనుమతులు ఇవ్వడం లేదని, కేవలం హిందూ రాజుల, హిందూ మతం యొక్క గొప్పతనం పై మాత్రమే పరిశోధనలు కొనసాగాలని ఆంక్షలు విధిస్తున్నారని విచారణ వ్యక్తం చేశారు. ప్రొ . సూరేపల్లి సుజాత మాట్లాడుతూ జీవన్ కుమార్ తన 30 ఏళ్ల మానవ హక్కుల కార్యచరణలో భాగంగా రాసిన సమస్యలు ఇప్పటికైనా పరిష్కారమైతే బాగుండనని అన్నారు. సామాజిక సమస్యలను ప్రస్తావించే మాలాంటి వాళ్లపై అసభ్యకరమైన ట్రూల్స్ చేస్తున్నారని అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్, సూరేపల్లి సుజాత, డాక్టర్ తిరుపతయ్యలు ఇతర వక్తలుగా పాల్గొన్నారు.పుస్తకాల రచయిత జీవన్ కుమార్ సమావేశంలో తన అనుభవాలను పంచుకున్నారు.సామాజిక హక్కుల రంగాల్లో పనిచేసి అమరులలైన వారి కుటుంబ సభ్యులు సజీవస్మృతులు పుస్తకావిష్కరణలో పాల్గొనిఆవిష్కరించారు.

### ఆవిష్కరణ పుస్తకాలు:

1).వీధి బతుకులు విస్థాపనలు. 2).సజీవ స్మృతులు.రచయిత: ఎస్. జీవన్ కుమార్,ప్రచురణ: మానవ హక్కుల వేదిక.ప్రధాన వక్త: కల్పన కన్నభిరాన్ , సామాజిక పరిశోధకురాలు, వక్తలు: 1).ప్రొ.సూరేపల్లి సుజాత 2).డా.ఎస్.తిరుపతయ్యఆవిష్కరణ.ఈ కార్యక్రమంలో వేమన వసంతలక్ష్మి, కాత్యాయని విద్మహే, దేవులపల్లి అమర్, కవయిత్రి విమల,మెట్టు రవీందర్, కె అనురాధ, తో పాటు కవులు, రచయితలు, తదితరులు పాల్గొన్నారు.

### రోస్టర్ విధానాన్ని సవరించాలి

### మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు

జాతీయ మాలమహానాడు ఆధ్వర్యములో ఈనెల 8న నల్లగొండలోని గడియారం సెంటర్ వద్ద చేపట్టే మహా ధర్నా కు మాలలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చందనపల్లి గ్రామంలో మహాధర్నకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పుట్టిన నాటి నుంచి నేటి వరకు పార్టీకి వెన్ను దండుగా ఉంటూ కాంగ్రెస్ ను భుజాల మీద మోస్తూన్నా మాలలను రేవంత్ రెడ్డి మోసం చేశాడని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను ఆశాస్త్రీయంగా వర్గీకరించి మాలలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్న వర్గీకరణను రద్దు చేసి రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. మాలలంతా సంఘటితమై ఎస్సీ వర్గీకరణ రద్దు చేసే అంతవరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఈ నెల 8న నిర్వహించే మాలల మహాదారులకు జిల్లా నలుమూలల నుంచి మాలలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ ప్రోగ్రాం ఇన్చార్జి కూన యాదయ్య, పట్టేటి రవి, గంగుల యాదయ్య, సంద నాగరాజు, నీరుడు నాగయ్య, వల్కి నితిన్, సంద సాయి,శివ, సామ ఇస్సాకు, తెలగమళ్ల గురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### రోస్టర్ విధానాన్ని సవరించాలి

### .మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు



జాతీయ మాలమహానాడు ఆధ్వర్యములో ఈనెల 8న నల్లగొండలోని గడియారం సెంటర్ వద్ద చేపట్టే మహా ధర్నా కు మాలలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చందనపల్లి గ్రామంలో మహాధర్నకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పుట్టిన నాటి నుంచి నేటి వరకు పార్టీకి వెన్ను దండుగా ఉంటూ కాంగ్రెస్ ను భుజాల మీద మోస్తూన్నా మాలలను రేవంత్ రెడ్డి మోసం చేశాడని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను ఆశాస్త్రీయంగా వర్గీకరించి మాలలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్న వర్గీకరణను రద్దు చేసి రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. మాలలంతా సంఘటితమై ఎస్సీ వర్గీకరణ రద్దు చేసే అంతవరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఈ నెల 8న నిర్వహించే మాలల మహాదారులకు జిల్లా నలుమూలల నుంచి మాలలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ ప్రోగ్రాం ఇన్చార్జి కూన యాదయ్య, పట్టేటి రవి, గంగుల యాదయ్య, సంద నాగరాజు, నీరుడు నాగయ్య, వల్కి నితిన్, సంద సాయి,శివ, సామ ఇస్సాకు, తెలగమళ్ల గురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ సాయినగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పనుల నాణ్యత, పురోగతిని సమీక్షించిన మంత్రి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

# కబీర్ దాసు సేవలు ప్రశంసనీయం ...
## --- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



బివనపర్తి లోకల్ గైడ్ ఆగ స్ట్ 2 : పంచాయతీరాజ్ శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నేనావత్ కబీర్ దాసు సేవలు ప్రశాంసనీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొనియాడారు. ఆదివారం వనపర్తి పట్టణం లో కబీర్ దాసు పదవీ విరమణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే హజరై కబీర్ దాసు దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్ష లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికీ పదవీ విరమణ అనేది సహజమే నన్నారు. ఉద్యోగ జీవితంలో ప్రజల మన్ననలు పొందడం, నిజాయితీగా విధులు నిర్వహించడం, పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించడం గొప్ప విషయమ న్నారు. ప్రభుత్వ సేవ అనుభవాన్ని, పరిజ్ఞానాన్ని, సామాజిక బాధ్యతను, ప్రజల సంక్షేమం కోసం వినియోగించాలని ఆయన సూచించారు. ఉద్యోగ విరమణతో సేవలు ముగిసిపోవని, కొత్త జీవితానికి అది ఒక ప్రారంభమని, మిగిలిన శేష జీవితాన్ని ప్రజాసేవకు, సమాజాభివృద్ధికి అంకితం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈకార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు ఉద్యోగస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలసిన చిర్రా రవీందర్ యాదవ్
## నందినగర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన యువనేత

జన్మదినం సంబంధించిన బర్త్ డే ఫ్రేమ్ అందజేతపూరీ తీరాన సైకత శిల్పంను ఏర్పాటు చేసిన చిర్రా రవీందర్ యాదవ్సైకత శిల్పం చిత్ర పటాన్ని కేటీఆర్ కి అందించిన చిర్రా రవీందర్ యాదవ్

రవీందర్ యాదవ్ పై ప్రశంసలు కురిపించిన వర్కింగ్ ప్రెసిడెంట్శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలు, పార్టీ బలోపేతంపై చర్చవర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో వచ్చే ప్రతి ఎన్నికల్లో భారాసదే విజయం శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధీమా






లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ నందినగర్ లోని ఆయన నివాసంలో ప్రత్యేకంగా కలిశారు. మర్యాదపూర్వక సమావేశంలో కేటీఆర్ కి సైకత శిల్పంతో కూడిన చిత్ర పటాన్ని అందించారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ పూరీ తీరాన సైకత శిల్పాన్ని ఏర్పాటు చేసి బర్త్ డే విషెస్ తెలిపారు. అందుకు సంబంధించిన ఫోటో ఫ్రేమ్ ను కేటీఆర్ కి అందించారు. ఫోటో ఫ్రేమ్ తో పాటు సైకత శిల్పం విషయాలను వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్, చిర్రా రవీందర్ యాదవ్ పై ప్రశంసలు కురిపించారు. బాగుందని కితాబిచ్చారు. అలాగే శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలను సైతం చర్చించారు. పార్టీ బలోపేతంకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో భారాసను గెలిపించుకొని తీరుతామన్నారు. ఎంత మంది నేతలు పార్టీలు మారినా భారాసకు తిరుగులేదని, యువ నాయకత్వంతో ముందుకు సాగుతున్నామని, జెన్ జీ ఆశయాలకు అనుగుణంగా బలోపేతం జరుగుతుందని వెల్లడించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరేస్తామని వెల్లడించారు.

# అశ్వారావుపేటలో టీజేఎంయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం

30 మంది జర్నలిస్టులకు సభ్యత్వ రసీదులు అందజేత

యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు



లోకల్ గైడ్ : అశ్వారావుపేట పట్టణంలో ఆదివారం తెలంగాణ జర్నలిస్ట్స్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) రాష్ట్ర యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఉదయరాఘవేంద్ర , అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడు నూనె హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్టేట్ ఈసీ, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా కోశాధికారి ఏ.ఎం. కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్ మాట్లాడుతూ టీజేఎంయూ రాష్ట్ర యూనియన్ స్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ సేవలను వివరించారు. అలాగే యూనియన్ అనుబంధ సంస్థ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (ఎన్ యూ జే ఐ) లక్ష్యాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. అనంతరం స్టేట్ ఈసీ, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్ చేతుల మీదుగా 24 మంది జర్నలిస్టులకు సభ్యత్వ రసీదులు అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారిపై నమోదవుతున్న కేసుల విషయంలో యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సభ్యులకు 24 గంటలూ, వారంలో ఏడు రోజులూ యూనియన్ నాయకత్వం అందుబాటులో ఉంటుందని చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గం, మండల స్థాయిలో పదవులు చేపట్టే సభ్యులకు పూర్తి




సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో అశ్వారావుపేట నియోజకవర్గంలో భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటు నియోజకవర్గ కమిటీ ఏర్పాటు కోసం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశానికి రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని జర్నలిస్టులు, మండల స్థాయి రిపోర్టర్లు సభ్యత్వాలు తీసుకుని యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని, కొత్త సభ్యులను చేర్చి జర్నలిస్టుల సంక్షేమానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా స్టాఫర్లు, అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు, మండల స్థాయి రిపోర్టర్లు, యూనియన్ సభ్యులు. ఎన్ సుబ్బారావు. పి సత్యనారాయణ. ఎం రవికుమార్. కే నరసింహారావు. యు హరి బ్రహ్మానందం. టి శివ శంకర్. జే దేవరాజు. ఏ శ్రీనివాస్ ముళ్లగిరి రమేష్. టి చంద్రశేఖర్. టీ మధు ప్రశాంత్. రాయల పోలయ్య. షేక్ అబ్బాస్. బి రాము. ఎస్ రాజశేఖర్. మడకం వెంకన్న బాబు. ఎస్కే గని. నార్లపాటి సోమేశ్వరావు. కొండ అరుణ్ కుమార్ . ఎం విజయ్. కే దుర్గారావు తదితరులుపెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవేపై రాకపోకలకు గ్రీన్ సిగ్నల్

దేవరపల్లి రహదారిపై ప్రయాణించిన మంత్రి తుమ్మల

నితిన్ గడ్కరీ అనుమతితో సాకారమైన ప్రాజెక్టురూ.3,573 కోట్లతో నిర్మాణం పూర్తి హైదరాబాద్ నుంచి ఉత్తరాంధ్ర, పశ్చిమ బెంగాల్‌కు నేరుగా అనుసంధానంప్రయాణ సమయం సగానికి తగ్గింపు ఆరు గంటల నుంచి రెండున్నర గంటల్లో రైతులు స్థానికలకు ఉపాధి రవాణా వరం2017 నుంచి నిరంతర పర్యవేక్షణ ఫలించిన మంత్రి తుమ్మల కృషి



ఖమ్మం, ఆగస్టు 2: లోకల్ గైడ్:తెలుగు రాష్ట్రాల ప్రజలు దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్న ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైటెక్ హైవేపై రాకపోకలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదంతో రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా దేవరపల్లి రహదారిపై ప్రయాణించి పరిస్థితిని పరిశీలించారు. తెలంగాణ తొలి రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన



నాటి నుంచి ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి తుమ్మల చిరకాల స్వప్నం ఎట్టకేలకు నెరవేరింది. మంత్రి తుమ్మల ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 1న అధికారులు రాకపోకలకు అనుమతించారు. అనధికారికంగా ప్రజల రాకపోకలు కొనసాగడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఈ రహదారిపై ప్రయాణించడం విశేషం. తుమ్మల కృషి ఫలితం: 2017 నుంచి నిరంతర పర్యవేక్షణకేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుమతి మంజూరు చేయగా, అప్పటి కేంద్ర రహదారుల కార్యదర్శి గిరిధర్ (ఐఏఎస్) సహకారంతో 2017లోనే డీపీఆర్ సిద్ధం చేయించి, 2018 నాటికే భూసేకరణ పూర్తి చేయించడం ద్వారా మంత్రి తుమ్మల ఈ ప్రాజెక్టుకు వేగం అందించారు. టెండర్ల దశ నుంచి పనుల పూర్తి వరకూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ధ్వంసలాపురం, కల్లూరు, వేంసూర్ వంటి కీలక ప్రాంతాల్లో కొత్త ఎగ్జిట్ పాయింట్ల మంజూరుపై ప్రత్యేకంగా కృషి చేసి సాధించారు. దీనిపై స్థానికులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రూ. 3,573 కోట్లతో నిర్మాణం - 165 కి.మీ. పొడవుభారత్‌మాల ఎకనామిక్ కారిడార్ పథకం కింద నిర్మించిన ఈ రహదారి తెలంగాణలోని ఖమ్మం జిల్లా తల్లంపాడు వద్ద ప్రారంభమై, ఏపీలోని రాజమండ్రి సమీపంలోని దేవరపల్లి వద్ద (జాతీయ రహదారి-16పై) ముగుస్తుంది. మొత్తం 165 కిలోమీటర్ల పొడవులో - తెలంగాణలో 90 కి.మీ., ఏపీలో 75 కి.మీ. మేర ఈ రహదారి విస్తరించి ఉంది. ఈ మార్గం అందుబాటులోకి రావడంతో హైదరాబాద్-రాజమండ్రి-విశాఖపట్నం మధ్య ప్రయాణికులు విజయవాడ మీదుగా వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. తద్వారా సుమారు 56 కిలోమీటర్ల దూరం, సూర్యాపేట నుంచి చూస్తే దాదాపు 100 కిలోమీటర్ల దూరం ఆదా అవుతుందతెలుగు రాష్ట్రాల్లోనే తొలి యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ హైవేఈ రహదారి తెలుగు రాష్ట్రాల్లోనే తొలి యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ హైవేగా ప్రత్యేకత సంతరించుకుంది. నిర్ణీత ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద మాత్రమే ప్రవేశం కల్పిస్తూ, ప్రతి 18 కిలోమీటర్లకు ఒక ఎంట్రీ/ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేశారు. ప్రయాణించిన దూరాన్ని బట్టి టోల్ వసూలు చేసే 'క్లోజ్డ్ టోలింగ్ సిస్టం'ను అందుబాటులోకి తెచ్చారు. భద్రత కోణంలో ఐదు చోట్ల అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఏటీఎంఎస్), ప్రతి 2 కిలోమీటర్లకు 360 డిగ్రీల సీసీ కెమెరాలు, సోలార్ దీపాలు, ప్రతి 5 కిలోమీటర్లకు ఎమర్జెన్సీ ఓపెనింగ్‌లు ఏర్పాటు చేశారు. అతివేగం, సీట్‌బెల్ట్ ధరించకపోవడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలను ఏఐ కెమెరాలు గుర్తించి నేరుగా చలాన్లు జారీ చేస్తాయి. ప్రతి 50 కిలోమీటర్లకు 5 ఎకరాల విస్తీర్ణంలో హోటళ్లు, పెట్రోల్ బంకులు, వాష్‌రూమ్‌ల వంటి సదుపాయాలు కల్పించారు. రైతులకు, స్థానికులకు వరంపచ్చని పంట పొలాల మధ్య నుంచి సాగే ఈ రహదారి ప్రయాణికులకే కాక రైతులు, స్థానికులకు కూడా ఎంతో ఉపయోగపడనుంది. ఈ ప్రాజెక్టు వెంబడి ఉన్న ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సౌలభ్యం, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి చెందుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నా ప్రయత్నాలు ఫలించాయి;మంత్రి తుమ్మలఈ ప్రాజెక్టు కోసం తాను వేసిన ప్రతి అడుగూ ఫలించిందని, దశాబ్ద కాలంగా పడిన శ్రమ ఈ రోజు కళ్లెదుటే సాకారమైందని మంత్రి తుమ్మల పేర్కొన్నట్లు తెలుస్తోంది. దేవరపల్లి రహదారిపై స్వయంగా ప్రయాణించి పరిస్థితులను పరిశీలించిన ఆయన, తాను మొదలుపెట్టిన ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా విజయవంతంగా ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయని, ఇది కేవలం ఒక రహదారి కాదని, తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ మధ్య శాశ్వత అనుబంధానికి వారధి అని వ్యాఖ్యానించారు.

## అశ్రునయనాల మధ్య లక్ష్మయ్యకు ఘన నివాళి
## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం, ప్రజా నాయకులు

కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిన మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్




ఖమ్మం జిల్లా , కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్ , ఆగస్టు 2:కారేపల్లి మండల పరిధిలోని గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, ఎర్రబెల్లి రాము, సతీష్‌ల తండ్రి ఎర్రబెల్లి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన దశదిన కార్యక్రమం ఆదివారం గ్రామంలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరై లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మండల నాయకులు ధరావత్ వినోద్ కుమార్, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కే. నరేంద్ర, రామూర్తి తదితరులు పాల్గొని లక్ష్మయ్య సేవలను స్మరించుకున్నారు. గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరి అభిమానాన్ని చూరగొన్న వ్యక్తిగా లక్ష్మయ్యను వారు కొనియాడారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకే కాకుండా గ్రామానికి కూడా తీరని లోటని పేర్కొంటూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ లక్ష్మయ్య కుటుంబ సభ్యులను చరవాణిలో పరామర్శించి,తన అనుచరుల ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి శ్రీను, బాబోత్ వీరన్న (చక్రం), రఘు, కోటి, భావుసింగ్, రవీందర్‌తో పాటు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి అశ్రునయనాల మధ్య ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## టి ఆర్ ఎస్ లో ఖాజీపూర్ యువకుల చేరిక
## ఎర్రోళ్ల రవికుమార్‌కు గ్రామ అధ్యక్షుడిగా నియామకం



నారాయణపేట ఆగస్టు 2: నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన యువకులు ఎర్రోళ్ల రవికుమార్, దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు యువకులు ఆదివారం తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం దిశగా సేవలం దించాలనే లక్ష్యంతో ఎర్రోళ్ల రవికుమార్‌ను ఖాజీపూర్ గ్రామ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షుడిగా నియమి స్తూ నియామక పత్రాన్ని గవినోళ్ల శ్రీనివాస్ అందజే శారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన పార్టీ సిద్ధాంతాలను, "పంచ జన్యం" కార్యక్రమాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చేయాలని, ప్రజల సమస్య ల పరిష్కారానికి ఎల్లప్పు డూ అందుబాటులో ఉండా లని కోరారు. అలాగే పార్టీ జాతీయ నాయకురాలు కవిత ను తెలంగాణ ముఖ్యమంత్రిగా చూడాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచే యాలని ఆయన పిలుపు నిచ్చారు. పార్టీలో చేరిన ఎర్రోళ్ల రవికుమార్, దాసరి శ్రీనివాస్లకు గవినోళ్ల శ్రీనివాస్ ప్రత్యేక అభినం దనలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి వారి సేవలు కీలకమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లి వెంకటయ్య, పార్టీ జిల్లా నాయకులు పల్లెబండ నర్సిములు, పేరపల్లికి చెందిన కే. కవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా
## ఈనెల 31 వరకు 30 పోలీస్ యాక్ట్ ఎస్పీ డాక్టర్ వినీత్




నారాయణపేట ఆగస్టు 2:నారాయణపేట జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలగకుండా ఉండే లా జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 31 వరకు భారత పోలీస్ చట్టం-1861లోని సెక్ష న్-30ను అమలు చేస్తు న్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, ప్రజాహితం దృష్ట్యా ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నా రు. ఈ మేరకు ఆగస్టు 31 వరకు జిల్లా వ్యాప్తంగా ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ముంద స్తు పోలీసు అనుమతి లేకుండా ఎలాంటి రాజకీ య సభలు, ర్యాలీలు, ధర్నాలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించ రాదని స్పష్టం చేశారు. అలాగే జిల్లా పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో మైక్ లు, లౌడ్‌స్పీకర్లు వినియో గించాలంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించా రు. అదేవిధంగా పండుగ లు, సంప్రదాయ వేడుకలు, ఆచారాలకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణ కోసం కూడా నిర్వాహకులు ముందస్తుగా సంబంధిత పోలీసు అధికారులకు దరఖాస్తు చేసుకుని అను మతి పొందాలని ఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి శాంతి భద్రతల పరిరక్షణకు తోడ్పడాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుం టామని ఎస్పీ హెచ్చరించా రు.

# పేట జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలి
# బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్



నారాయణపేట ఆగస్టు 2 :ఎల్నీనో కారణంగా వర్షాలు కురియక నారాయణపేట జిల్లాలో పంటలు ఎండిపోయాయని రైతులను ఆదుకోవడం కోసం జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలనీ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కే. శ్రీనివాస్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో తగినంత వర్షపాతం లేకపోవడంతో పంటలు పూర్తిగా ఎండి పోయి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. రైతులు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికిరాక తీవ్ర నిరాశలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే నారా యణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, జిల్లా వ్యాప్తంగా పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహా రం అందించాలని డిమాం డ్ చేశారు. అలాగే రైతు లకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంట రుణాలపై వడ్డీ మినహాయింపు, అవసరమైన ఇతర సహాయ చర్యలు వెంటనే చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు

# బాల సుబ్రహ్మణ్యం, జానకీ స్మరణలో ఓరుగల్లులో స్వరాభిషేకం....

ఆర్యవైశ్య సంఘం జాతీయ నాయకులు గట్టు మహేష్ బాబు....వెల్లడి

కళాసేవ రత్న అవార్డుతో ఈ మల్లేశంకు సన్మానం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు02(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ లోని అంబేద్కర్ భవన్లో ఓరుగల్లు కళాకారుల ఆధ్వర్యంలో దివంగత ప్రముఖ గాయకులు బాల సుబ్రహ్మణ్యం, జానకీ స్మరణలో 'స్వరాభిషేకం' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, ఏసీ పీలు ఎం. జితేందర్ రెడ్డి,కె.విజయ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం జాతీయ నాయకులు గట్టు మహేష్ బాబు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డిసిపి ధారా కవిత మాట్లాడుతూ సంగీ తంతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఉద్యమ సమయంలో పాడిన పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అనే పాట పాడి ఈ సందర్భంగా ఉత్తేజపరిచారు. కళలను, కళాకారులను ప్రోత్స హిస్తున్న కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల మాజీ డైరెక్టర్ ఈగ మల్లేశం సంగీత దంపతులను సత్కరించి విశిష్ట సేవా పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జాతీయ నాయకుడు గట్టు మహేష్ బాబు మాట్లాడుతూ ఓరుగల్లు కళాకారులకు పుట్టినిల్లని, దివంగత బాలసుబ్రమణ్యం ను వరంగల్ ఎన్ఐటి కి తీసుకొచ్చి సత్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం రాము, పులి గణేష్, చంద్రశేఖర్, హంసలేక మధుసూదన్, జిబి కల్చర్ ఆర్ట్స్ జడల శివ, బూర విద్యాసాగర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన కోట మైసమ్మ తల్లీ



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి) : లోకల్ గైడ్, ఆగస్టు 2 : మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ కోట మైసమ్మ అమ్మవారు ఆదివారం శాకాంబరి అవతారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. అమ్మవారిని పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, ధాన్యాలతో సర్వాంగ సుందరంగా అలంకరించగా, ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని దర్శించుకునేందుకు పరిసర గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్స పట్టాభి రామారావు, ఆలయ ఈవో కే. వెంకటయ్య ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, క్యూలైన్లు, ప్రసాదాల పంపిణీ తదితర ఏర్పాట్లు చేశారు. ఆలయ సిబ్బంది, సేవకులు భక్తుల రద్దీని సమర్థంగా నియంత్రిస్తూ దర్శనం సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టారు. పురాణాల ప్రకారం భూమిపై కరువు, ఆహార కొరత ఏర్పడిన సమయంలో సమస్త జీవరాశిని రక్షించేందుకు ఆదిశక్తి దుర్గాదేవి శాకాంబరి దేవి అవతారాన్ని ధరించిందని భక్తులు విశ్వసిస్తారు. పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, ఆకుకూరలు, వృక్షసంపదకు అధిష్ఠాన దేవతగా శాకాంబరి తల్లిని కొలుస్తారు. ఆమె అనుగ్రహంతోనే భూమిపై ఆహారం, నీరు సమృద్ధిగా లభిస్తాయని భక్తుల నమ్మకం. శాకాంబరి అలంకారంలో కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యప్రదమని భక్తులు పేర్కొంటూ, అమ్మవారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఆలయంలో భక్తిశ్రద్ధల నడుమ ప్రత్యేక పూజలు, హారతులు, తీర్థప్రసాదాల పంపిణీ ఘనంగా నిర్వహించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
జనరల్ న్యూస్
సోమవారం - 03- ఆగష్టు - 2026

## నీట్ కౌన్సెలింగ్‌లో అప్రమత్తంగా ఉండాలి..
## పేద విద్యార్థుల వైద్య విద్యకు అండగా ఉంటా: హరీశ్ రావు

వైరల్ ఫీవర్‌తో సభకు హాజరుకాలేక ఫోన్ ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులకు దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి



సిద్దిపేట, ఆగస్టు 2(లోకల్ గైడ్): నీట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు మెడికల్ సీట్ల కౌన్సెలింగ్ ప్రక్రియలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. సిద్దిపేట టీచర్స్ భవన్‌లో నిర్వహించిన చీజుజు రిజిస్ట్రేషన్, వెబ్ కౌన్సెలింగ్ అవగాహన సదస్సులో ఆయన వైరల్ ఫీవర్ కారణంగా ప్రత్యక్షంగా పాల్గొనలేకపోయినా, ఫోన్ ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు.ఆల్ ఇండియా కోటా, స్టేట్ కోటా, మేనేజ్మెంట్/ఎన్ఆర్ఐ కోటాల్లో తప్పనిసరిగా వేర్వేరుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలకు ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్లు నమోదు చేయాలని సూచించారు. కొద్ది కాలేజీలకే పరిమితమైతే సీటు కోల్పోయే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, తాను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సమయంలో 25 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం జనాభా ప్రాతిపదికన దేశంలో అత్యధిక ఎంబీబీఎస్ సీట్లు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు.ఇటీవల ప్రభుత్వ మెడికల్ సీటు సాధించిన పేద విద్యార్థిని అఖిలకు ఐదేళ్ల ఎంబీబీఎస్ చదువుకు అయ్యే ఫీజులు, పుస్తకాల ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. గతంలోనూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు మెడికల్ విద్యార్థులకు సాయం చేశానని చెప్పారు.సిద్దిపేట నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ సీటు సాధించి ఫీజులు చెల్లించలేని నిరుపేద విద్యార్థులు ఎవరైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వారిని సొంత పిల్లల్లా భావించి చదివించే బాధ్యత తీసుకుంటానని హరీశ్ రావు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీరాజ్యం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ సవాల్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బిఆర్ఎస్ నాయకుల సవాలును స్వీకరించి సోమవారం ఉదయం 11గంటలకు కాంటా అంబేద్కర్ కాంటా చౌరస్తా వద్ద ఎదురు చూస్తామని బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు.ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.గత10సంవత్సరాల కాలంగా బెల్లంపల్లి పట్టణాన్ని,నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోవడం వల్లనే మీ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను ప్రజలు ఇంటి వద్ద కూర్చోబెట్టారని అన్నారు.కాంగ్రెస్ నాయకులు కబ్జా కోర్లు అంటు బిఆర్ఎస్ నాయకులు నూనేటి సత్యనారాయణ,బత్తుల సుదర్శన్ లు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.దొంగే దొంగ అంటు మాట్లాడడం వారి అమాయకత్వానికి,మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు.కబ్జాలు అంటేనే బిఆర్ఎస్ పార్టీ నాయకులే అని ప్రజలకు తెలుసు అన్నారు.10సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో తెలియని ప్రజలకు కబ్జాలు అంటేనే బిఆర్ఎస్ నాయకులు అని ప్రజలకు తెలిసే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నాయకులను ఇండ్లలో కూర్చోబెట్టారని అన్నారు.కెసిఆర్ గడీల పాలనలో ప్రజలు ఎన్నో అవస్థలు పడి ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగిపోతుంటే భవిష్యత్తులో బిఆర్ఎస్ నాయకులకు పునాదులే లేకుండా పోతాయని లేనిపోని ఆరోపణలు చేస్తు పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తు సాగిపోతున్న ఎమ్మెల్యే పట్ల,అదేవిధంగా పార్టీ శ్రేణులను అహర్నిశలు ఉత్తేజపరుస్తు ప్రజల్లో కాంగ్రెస్ కు ప్రత్యేక గుర్తింపు కలగజేస్తున్న పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే తరిమికొడతామని హెచ్చరించారు.ఇచ్చిన హామీల ప్రకారం ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్గం,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లు అహర్నిశలు కృషి చేస్తు హామీలు నెరవేస్తున్నారని అన్నారు.సవాళ్లు విసురుడు కాదు సవాళ్లు ఎదుర్కొనేందుకు కాంటా చౌరస్తాకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో 8వ వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్,నాయకులు దేవసాని ఆనంద్,ఎస్ కె ఖాజాపాషా,జమ్మికుంట విజయ్,సోకాల శ్రీనివాస్,దెబ్బేటి రమేష్,కుంభాల రాజేష్,కన్నూరి వెంకటేష్,ఎలుక ఆకాష్,దామెర శ్రీనివాస్,ఎండి వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన పల్లి గ్రామాన్ని
## అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ఆదర్శగ్రాపంగా తీర్చిదిద్దుతా.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.నల్గొండ మండలం, కంచనపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం అయన కంచనపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ కంచనపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇది వరకే గ్రామం నుండి హైదరాబాద్, నల్గొండ, చిట్యాల తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు డబుల్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామని, గ్రామ పరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు 11 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన కంచనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ను వచ్చే దసరా నాటికి పూర్తి చేస్తామని తెలిపారు .అంతేకాక గ్రామానికి 3 కోట్ల రూపాయలతో 33/11 కె వి షబ్ స్టేషన్ ను మంజూరు చేయడం జరిగిందని, కంచనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు, 33/11 కేవీ సబ్ స్టేషన్ ను దసరా రోజున ప్రారంభిస్తామని, అదే రోజున తన సొంత నిధులతో గ్రామంలోని ఆడబిడ్డలందరికి పట్టుచీరలు పెడతానని మంత్రి తెలిపారు. బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. అలాగే ఎస్ఎల్ బి సి ద్వారా జిల్లాలోని 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేయటమే తన ధ్యేయమని ,ఇందులో భాగంగా ఎస్ఎల్ బి సి పునర్నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని, 2028 ఆగస్టు నాటికి పూర్తి చేసి సాగునీరు అందిస్తామని తెలిపారు. కంచనపల్లిలో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు ,సాగునీటితో పాటు ,పాఠశాలను మోడల్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వారి ద్వారా చిన్నచిన్న వ్యాపారాలతో పాటు, రైస్ మిల్లులు, గోదాములు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కంచనపల్లి గ్రామ సమస్యలను తనతో పాటు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని, పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యాన్ని ఇస్తున్నదని చెప్పారు, మూడేళ్లలో గ్రామానికి మరో వంద ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని మంత్రి వెల్లడించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు, చర్చించుకునేందుకు గ్రామపంచాయతీ చక్కని వేదిక అని అన్నారు. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి కాకుండా ఆరు తడి పంటలు వేసుకోవాలన్నారు. గ్రామానికి ఇది వరకే 35 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, వీటిలో 26 పూర్తయినట్లు చెప్పారు. తక్కినవి వివిధ దశలలో ఉన్నాయన్నారు. విద్యాభివృద్ధిలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని ,మహిళా సంఘ భవనాలు పురోగతిలో ఉన్నాయని, గ్రామంలో ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని, తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మహేశ్వరి మాట్లాడారు. మాజీ జెడ్పిటిసిలు గుమ్మల మోహన్ రెడ్డి, లక్ష్మయ్య,ఆర్ అండ్ బి ఎస్ . ఈ మోహన్ ,పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి,తహసిల్దార్ పరశురాం, ఎంపీడీవో యాకూబ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ శాంభవి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ
## ఆధ్వర్యంలో ఘనంగా శిష్య రత్న
## పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు




కుత్బుల్లాపూర్ ఆగస్టు 02 (లోకల్ గైడ్ ప్రతినిధి)భాస్కర్ ఆడిటోరియం బి ఎం బిర్లా మందిర్ లోశ్రీ శాంభవి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా "శిష్య రత్న పురస్కారాలు--2026" కార్యక్రమం నిర్వహించారు. భారతీయ సాంప్రదాయ నృత్యకళ అయిన కూచిపూడిని ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన శిష్యులను సత్కరించడం లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని అత్యంతవైభవంగానిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ నృత్యకారులు, కళాకారులు, కళాభిమానులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్యరంగంలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను శిష్య రత్న పురస్కారం--2026తో సన్మానించారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమాన్ని శ్రీ శాంభవి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆర్గనైజర్, దొండ్ల పూజిత కో ఆర్డినేటర్ సమన్వయం చేయగా, అకాడమీ గురువు సుమెద జోషి ఆధ్వర్యంలో కార్యక్రమంవిజయవంతంగా సాగింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళలను భావితరాలకు చేరవేయాలంటే ఇలాంటి కళా కార్యక్రమాలునిరంతరంనిర్వహించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ వేడుకలో పలువురుప్రముఖకళాకారులు,తల్లిదండ్రులు, విద్యార్థులు, కళాభిమానులు పాల్గొని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో ఘనంగా ముగిసింది.

## గ్రామ దేవతల ఆశీస్సులు ఉండాలి
## మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మి శ్రీ





గండిపేట, ఆగస్టు 2 (లోకల్ గైడ్): గ్రామ దేవతల ఆశీస్సులు ప్రతి ఒక్కరికి పై ఉండాలని నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మి శ్రీ ఆకాంక్షించారు. ఆదివారం నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని నల్ల పోచమ్మ దేవాలయం లో అమ్మ వారికి వడి బియ్యం సమర్పించారు, ప్రత్యేక పూజలు చేసి ఆషాఢ మాసంలో అమ్మవారి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## 24గంటల ఎస్ఐఆర్ మండల ప్రవాస్ అభియాన్



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్,జిల్లా ఇంచార్జి ఓదెలు సూచన మేరకు 24గంటల ఎస్ఐఆర్ మండల ప్రవాస్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట క్రిష్ణ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో శక్తికేంద్ర ఇంచార్జిలతో ఆదివారం సమావేశం నిర్వహించారు.స్థానిక బిఎల్ఓ లు,బిఎల్ఏ లతో కలిసి బూత్ లలో పర్యటన చేసి పూర్తి వివరాలు సేకరించి జిల్లా,రాష్ట్ర పార్టీకి పంపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి,నాయకులు పులుగం తిరుపతి,కేశవ రెడ్డి,మద్దెర్ల శ్రీనివాస్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు సుమలత క్రాంతి,శక్తి కేంద్రం ఇంచార్జి గంధం అనిల్,సోషల్ మీడియా కన్వినర్ ఓం సాయి,ఎర్రోజు శ్రీనివాస్,అనిల్,సుమ,సాయి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ పట్టణంలోని ప్రతి డివిజన్లో సిసి రోడ్లు
## డ్రైనేజీతో పాటు ప్రతి ఇంటికి రుణాలు తాగునీటి
## అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

నల్లగొండ తాసిల్దార్ కార్యాలయంలో కార్యాలయం లక్ష్మీ షాదీ ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు 64 లక్షల 7424 రూ .. చెక్కుల పంపిణీ.

రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.నల్గొండ పట్టణంలోని ప్రతి డివిజన్లో సిసి రోడ్లు, డ్రైన్లతో పాటు, ప్రతి ఇంటికి 24 గంటలు తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం అయన నల్గొండ తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు 64 లక్షల 7424 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్లో ఇదివరకే సిసి రోడ్లు, మురికి కాలువలు చేపట్టడం జరిగిందన్నారు. ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా తాగునీటి వాటర్ ప్లాంట్ కు 83 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేయించడం జరిగిందని, అంతేకాక మరో 300 కోట్ల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి తాగునీటి కోసం పట్టణానికి మంజూరు చేశారని చెప్పారు. నల్గొండ మునిసిపాలిటీ కార్పొరేషన్ అయినందున కేంద్రం నుండి 1000 కోట్ల రూపాయల నిధులు వచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. పట్టణంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇస్తున్నామని, అంతేకాక ఇదివరకే 700 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని ,ఇల్లు రానివారు సొంత స్థలాలు ఉంటే ఈ సంవత్సరం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వం పేదవారిదని, అందువల్ల పేదల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించరు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, నల్గొండ పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీటితో పాటు, అన్ని రకాలుగా మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం మాట్లాడారు.ఎంపీడీవో యాకూబ్ నాయక్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, కార్పొరేటర్ రఫీ ఉద్దీన్, పిఎసిఎస్ అధ్యక్షులు నాగరత్నం ,ఇతర కార్పొరేటర్లు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అంతకు ముందు మంత్రి సాయి నగర్ లో నిర్మాణంలో ఉన్న పెద్ద డ్రైన్ పనుల పురోగతిని పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమృత్ -2 కింద నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు మంజూరైన పనులను పబ్లిక్ హెల్త్ ఏస్ ఈ వెంకటేశ్వర్లు ద్వారా అడిగి తెలుసుకున్నారు.మంత్రి వెంట జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## చిన్నారులలో భక్తి భావం పెంపొందించేందుకు
## అనేక కార్యక్రమాలు తుమ్మ రాజ్ కుమార్





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 ( లోకల్ గైడ్ తెలంగాణ)చిన్నారులలో భక్తి భావం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో ఉపయోగపడతాయన్నారు యువసంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్. 10 సంవత్సరాలలోపు చిన్నారులు జైశ్రీరామ్ అంటూ 516 సార్లు రాసిన చిన్నారులకు ప్రశంసా పత్రం తో పాటు మెడల్స్ అందించారు.సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు మెడల్స్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్న ఆధునిక యుగంలో భక్తిభావంపెంపొందించాలంటే ఇలాంటి కార్యక్రమాలు చాలా నిర్వహించాల్సి ఉందని, సానున్న రోజుల్లో 15 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు కూడా మరిన్ని భక్తి భావ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వల్ప కాలంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందిన లభించిందని, సుమారు 500 కు పైన చిన్నారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారని, విడుదలవారీగా వారికి ప్రశంసా పత్రాలతో పాటు మెడల్స్ అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సమత కుమార్, యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు చిలగాని విశ్వనాథ్, తుమ్మని శాంత్, మెగా బ్లడ్ డోనర్ గాలిపల్లి కుమార్, రమేష్, శివ, న్యూ హరిజన్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న, గుంటి రాకేష్, చిన్నారులు తదితరులు ఉన్నారు.

## నాలుగు మండలాల
## క్రికెట్ పోటీల్లో తల్లాడ ప్రధమ బహుమతి..

మెడికల్ సూపర్ డెంట్ దశరథ్ నాయక్ కు ఘన సన్మానం..



ఖమ్మం ఆగస్టు2,: లోకల్ గైడ్: ఖమ్మంలో జరిగిన నాలుగు మండలాల క్రికెట్ పోటీల్లో తల్లాడ సత్తా సాటి ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఆదివారం ఖమ్మంలో కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు, తల్లాడ మండలాల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన తల్లాడ క్రీడాకారులు ప్రథమ స్థానాన్ని సాధించారు. ద్వితీయ స్థానాన్ని ఏన్కూర్ గెలుచుకున్నారు.ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు కోదాడ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ దశరథ్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు. ఓడినవారు నిరాశ పడకుండా మరలా రాణించాలని సూచించారు. అనంతరం ఆయనను ఇరుజట్ల క్రీడాకారులు శాలువాలతో సన్మానించి సత్కరించారు. తల్లాడ క్రీడాకారులను పడగలూరు సురేష్ తీసుకెళ్లి దగ్గరుండి పర్యవేక్షించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల, నుంచి,రాము,ధన,శ్రీకాంత్, సూర్య,రంగ నాగి,రవి, సందీపు, రమేష్,ఉపేందర్,క్రీడాకారులు పాల్గొన్నారు.

## 23 గ్రామాల అధ్యక్షులతో విజయవంతమైన ఆటో జేఏసీ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (లోకల్ గైడ్ తెలంగాణ )సుల్తానాబాద్ మండల సమావేశంముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, జేరిపోతుల కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన ఆటో సంక్షేమ బోర్డు 12 వేల రూ.ను తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం ప్రవేశపెట్టనున్న ఫస్ట్ టూ లాస్ట్ ఆర్టీసీ ఆటో అనే కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవాలని ఆటో డ్రైవర్లను మభ్యపెట్టే ఇలాంటి కార్యక్రమాలని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని నాయకులు మాట్లాడుతూ అన్నారు జిల్లా కన్వీనర్ ఎనగందుల నాంపల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల కమిటీ టౌన్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ ఎస్ కే జబ్బర్ మడిపెద్ద రమేష్ సురేష్, స్వామి రమేష్,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించాలి: భరోత్ కళ్యాణ్




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి): లోకల్ గైడ్, ఆగస్టు 2: ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ సోషల్ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన సోషల్ మీడియా సైన్యం ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, మాజీ తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్, ఖమ్మం ఇన్చార్జ్ మిర్యాల రామకృష్ణ పాల్గొని సోషల్ మీడియా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కారేపల్లి మండల గంగారం తండా జనసేన పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు భరోత్ కళ్యాణ్ మాట్లాడుతూ, జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై జనసేన వైఖరి, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో సోషల్ మీడియా ద్వారా పార్టీ బలోపేతం, తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టడం, యువతను జనసేన భావజాలానికి చేరువ చేయడం వంటి అంశాలపై నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి సోషల్ మీడియా కార్యకర్త కృషి చేయాలని, గ్రామస్థాయి నుంచి పార్టీ సందేశాలను ప్రజలకు చేరవేయడంలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని వివిధ మండలాలకు చెందిన జనసేన సోషల్ మీడియా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కారేపల్లి మండలానికి ప్రాతినిధ్యం వహిస్తూ గంగారం తండా సోషల్ మీడియా అధ్యక్షుడు భరోత్ కళ్యాణ్ పాల్గొని సమావేశంలో చర్చించిన అంశాలను స్వాగతించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## బస్టాండ్ లో గుంతను పూడ్చివేసిన అధికారులు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఆర్ టి సి బస్టాండ్ లో ఏర్పడిన భారీ గుంతను అధికారులు ఆదివారం పూడ్చి వేశారు.గత నెల 31న ఆర్టీసీ బస్టాండ్లో ఆకస్మికంగా ఒక భారీ గుంత ఏర్పడిన సమయంలో ఆ ప్రాంతంలో ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.జరిగిన సంఘటన తెలియగానే బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి,ఆసిఫాబాద్ డిఎం రాజశేఖర్ లు ఎంతో శనివారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.ఎమ్మెల్యే మందమర్రి సింగరేణి జిఎం రాధాకృష్ణతో ఫోన్లో మాట్లాడి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.యుద్ధ ప్రాతిపదికన బస్టాండ్ లో ఏర్పడిన భారీ గుంతను పూడ్చి వేయాలని ఎమ్మెల్యే కోరారు.దీంతో సింగరేణి,మునిసిపల్ అధికారుల పర్యవేక్షణలో బస్టాండ్ లో ఏర్పడిన భారీ గుంతను జేసిబీతో మట్టి నింపి పూర్తిగా పూడ్చి వేశారు.అయితే సాధారణంగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నపుడు అధికారులు శాస్త్రీయ నివారణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది,అకస్మాత్తుగా ఏర్పడిన గుంతను ఇసుకతో నింపాలి,కాని సంబంధిత అధికారులు అలా చేయకుండా అందుకు విరుద్ధంగా అధికారులు మట్టితో నింపడంతో నాణ్యత ప్రమాణాలను విస్మరించారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఐదుగురు పేకాటరాయుల అరెస్టు... లక్ష నగదు స్వాధీనం




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని సోమగూడెంలో ఓ ఇంట్లో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై రామగుండం పోలీస్ కమిషనరేట్ నార్కోటిక్ బృందం టాస్క్ ఫోర్స్ ఆదివారం దాడీ చేశారు.ఈ సంఘటనలో ఐదుగురు పేకాటరాయలను అరెస్టు చేశారు.టాస్క్ ఫోర్స్ బృందానికి అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం అర్ధరాత్రి పోలీసులు ఆ ఇంటిపై మెరుపుదాడి చేశారు.నిందితుల వద్ద నుండి1లక్ష10వేల630 నగదు,5మొబైల్ ఫోన్లు,3 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నిందితులను,స్వాధీనం చేసుకున్న నగదు,వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల కోసం కాసిపేట పోలీస్ స్టేషన్ కు అప్పగించారు.

## ప్రజలంతా సుఖ శాంతిషాలతో ఉండాలి - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి.






రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్, పల్లె చెరువు, లక్ష్మీ గూడా, శాంతి నగర్ తదితర ప్రాంతాల్లో ఆదివారం జరిగిన అమ్మవారి దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భక్తులను పలకరించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అడికే జనార్ధన్, రమేష్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, మధుసూదన్, రావుల భాస్కర్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఎస్. వెంకటేష్, సోమ శ్రీనివాస్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ కౌన్సెలింగ్‌లో అప్రమత్తంగా ఉండాలి.. పేద విద్యార్థుల వైద్య విద్యకు అండగా ఉంటా: హరీశ్ రావు

వైరల్ ఫీవర్‌తో సభకు హాజరుకాలేక ఫోన్ ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులకు దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి

సిద్దిపేట, ఆగస్టు 2(లోకల్ గైడ్): నీట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు మెడికల్ సీట్ల కౌన్సెలింగ్ ప్రక్రియలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. సిద్దిపేట టీచర్స్ భవన్‌లో నిర్వహించిన చీజుజు రిజిస్ట్రేషన్, వెబ్ కౌన్సెలింగ్ అవగాహన సదస్సులో ఆయన వైరల్ ఫీవర్ కారణంగా ప్రత్యక్షంగా పాల్గొనలేకపోయినా, ఫోన్ ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు.ఆల్ ఇండియా కోటా, స్టేట్ కోటా, మేనేజ్మెంట్/ఎన్ఆర్ఐ కోటాల్లో తప్పనిసరిగా వేర్వేరుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలకు ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్లు నమోదు చేయాలని సూచించారు. కొద్ది కాలేజీలకే పరిమితమైతే సీటు కోల్పోయే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, తాను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సమయంలో 25 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం జనాభా ప్రాతిపదికన దేశంలో అత్యధిక ఎంబీబీఎస్ సీట్లు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు.ఇటీవల ప్రభుత్వ మెడికల్ సీటు సాధించిన పేద విద్యార్థిని అఖిలకు ఐదేళ్ల ఎంబీబీఎస్ చదువుకు అయ్యే ఫీజులు, పుస్తకాల ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. గతంలోనూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు మెడికల్ విద్యార్థులకు సాయం చేశానని చెప్పారు.సిద్దిపేట నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ సీటు సాధించి ఫీజులు చెల్లించలేని నిరుపేద విద్యార్థులు ఎవరైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వారిని సొంత పిల్లల్లా భావించి చదివించే బాధ్యత తీసుకుంటానని హరీశ్ రావు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీరాజ్యం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిసి యాజమాన్యంపై మంచిర్యాల ఎమ్మెల్యే ఆగ్రహం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ఎసిసి క్వారీ రోడ్డు వంతెన నిర్మాణాన్ని అడ్డుకోవడానికి మీరెవరు అంటు ఎంసిసి యాజమాన్యంపై మంచిర్యాల ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం ఎసిసి క్వారిలోని అమ్మవారి జాతరకు ఆయన హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల అవసరాల దృష్ట్యా వంతెన నిర్మాణం చేపట్టాల్సిందేనని అన్నారు.అవసరమైతే వంతెన నిర్మాణం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.వంతెన నిర్మాణానికి ఎంసిసి యాజమాన్యం అడ్డుపడితే,అవసరమైతే ఎంసిసి భూములను పేదలకు పంచేందుకు కూడా వెనుకాడబోమని యాజమాన్యానికి ఎమ్మెల్యే తేల్చిచెప్పారు.నియోజకవర్గ ప్రజల అభివృద్ధ కోసం ఎవరు అడ్డుపడిన సహించేది లేదని అన్నారు.

## కొమురవెల్లి మల్లన్న ఆలయ మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం.. 30 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక



కొమురవెల్లి, ఆగస్టు 2(లోకల్ గైడ్): ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయాన్ని రాబోయే 30 ఏళ్ల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియ వేగం అందుకుంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయ పరిసరాల్లో తొలి విడత ప్రత్యేక సర్వే పూర్తయింది.రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలకు మాస్టర్ ప్లాన్ రూపొందించే కార్యాచరణలో భాగంగా తొలుత కొమురవెల్లి ఆలయానికి అవకాశం లేకపోవడంతో స్థానికులు, భక్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు. దీంతో స్పందించిన అధికారులు మాస్టర్ ప్లాన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి సర్వే ప్రారంభించారు. మరో రెండు విడతల్లో సర్వే పూర్తి చేసి సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపనున్నారు.ఏడాదికి సుమారు రూ.25 కోట్ల ఆదాయం కలిగిన ఈ ఆలయానికి గత 15 ఏళ్లుగా మాస్టర్ ప్లాన్ ప్రతిపాదన పెండింగ్‌లో ఉంది. ఏటా పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా రోడ్ల విస్తరణ, వసతి గృహాల నిర్మాణం, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఉందని భక్తులు కోరుతున్నారు. ఆలయానికి చెందిన 131 ఎకరాల స్థలంలో భక్తుల కోసం ఆధునిక సౌకర్యాలతో కొత్త నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రతి ఏడాది సుమారు 20 లక్షల మంది భక్తులు మల్లన్నను దర్శించుకోగా, జాతర మూడు నెలల్లోనే దాదాపు 10 లక్షల మంది వస్తున్నారు. వారాంతాలు, జాతర సమయంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో రాజీవ్ రహదారి నుంచి రెండు ప్రవేశ ద్వారాలను కలుపుతూ కొమురవెల్లి చుట్టూ బైపాస్ రోడ్డును నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.దేవాదాయ శాఖ అధికారులు మాట్లాడుతూ, తొలి విడత సర్వే పూర్తయిందని, మరో రెండు విడతల సర్వే అనంతరం సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. దీంతో కొమురవెల్లి మల్లన్న ఆలయ అభివృద్ధికి కొత్త ఊపు రానుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తి శ్రద్ధలతో బోనాల ఉత్సవాలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

మధురాపూర్ గ్రామ బోనాల ఉత్సవాలకు హాజరైన రవీందర్ యాదవ్



( లోకల్ గైడ్ షాద్నగర్ )ఫరూఖ్‌నగర్ మండలం మధురాపూర్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ రంగయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బొమ్మ యాదయ్య గౌడ్, ఆవ వెంకటయ్య, ఆవ జగన్, ఆంజనేయులు, ప్రేమ్ కుమార్ గౌడ్, శివ, భువనేశ్వర్ రెడ్డి, పాండు, శ్రీశైలం, రాఘవేందర్, అర్జున్, రామకృష్ణ, ప్రశాంత్, మహేష్ తదితరులు, కుర్వ సంఘం పెద్దలు, యువకులు, గ్రామస్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య వసతి,పౌష్టికాహారం అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సౌకర్యవంతమైన వసతి,పౌష్టికాహారం అందించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.ఆదివారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహసిల్దార్ మల్లికార్జున్,మండల విద్యాధికారితో కలిసి సందర్శించి విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు,త్రాగునీటి సౌకర్యం,పారిశుద్ధ్యం,తరగతి గదులు,వసతి గృహాలు,ఇతర మౌలిక సదుపాయాలతో పాటు విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థినుల ఆరోగ్య దృష్ట్యా పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన ఆహారాన్ని నిరంతరం అందించాలని తెలిపారు.భోజనశాలను పరిశీలించి సమర్థవంతంగా వినియోగించుకోవాలని,విద్యాలయ ప్రాంగణంలో ఉన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని చెన్నూరు మున్సిపల్ అధికారులను ఆదేశించారు.విద్యాలయానికి వచ్చిన తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,విద్యార్థులకు మెరుగైన విద్య,భద్రత,వసతి,పోషకాహారం అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య,వసతి,పోషకాహారం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మున్సిపల్ సిబ్బందిపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు.తహసీల్దార్,సంబంధిత అధికారులతో కలిసి1,8వ వార్డులలో లబ్ధిదారుల ఇండ్లను సందర్శించి పథకం అమలు,లబ్ధిదారుల వివరాలు,అందిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు.చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించి,ఫిర్యాదులపై సమగ్ర విచారణ నిర్వహించారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ఫలాలు పారదర్శకంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## జాతీయ ఓబీసీ మహాసభను విజవంతం చెయ్యండి. ఆగస్టు 7న, బెంగుళూరులో జాతీయ ఓబీసీ 11వ, మహాసభ.

వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు02(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,బీసీలకు చట్ట సభలో 50% రిజర్వేషన్ కల్పించాలని ఆగస్టు 7న బెంగళూరులో జరిగే 11వ, జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హన్మకొండ నక్కలగుట్ట హరిత హోటల్ నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 7న, అఖిల భారత జాతీయ ఓబీసీ ఆధ్వర్యంలో బెంగళూరులో జరిగే 11వ ఓబీసీ మహాసభ కు వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో బీసీ కులాలకు చెందిన విద్యార్థులు యువకులు, మహిళలు, బీసీ ఉద్యోగస్తులు, బీసీ ముఖ్య ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. జనాభాలో ఉన్న దాదాపు 60 శాతం బీసీలు అనేక సం.ల నుండి పోరాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ డిమాండ్ లను నెరవేర్చడం లేదని అన్నారు. చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలి, కేంద్రం లో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులు, మహిళా బిల్లు లో బీసీ మహిళలకు సబ్ కోటా, బీసీ ఉద్యోగస్థులకు ప్రమోషన్లలో రిజర్వేషన్, బీసీ క్రిమిలేయర్ రద్దు, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయడం తదితర డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 7న, బెంగుళూరు డాక్టర్ మన్మోహన్ సింగ్ సిటీ యూనివర్సిటీ వేదిక గా, కేంద్ర ప్రభుత్వలను నిలదీయడం జరుగుతుందని అన్నారు. ఈ జాతీయ ఓబీసీ మహాసభకు దేశం లోని 36 రాష్ట్రల నుండి దాదాపు 20వేల మంది బీసీ లు హాజరు కానున్నారని, వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్ తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, దొడ్డపల్లి రఘుపతి, తమ్మెల శోభరాణి, మాధం పద్మజ దేవి, సుశీల, తెల్ల సుగుణ, కిషోర్, అంబాల రవి పటేల్, అరెగంటి నాగరాజు, వేముల మహేందర్ గౌడ్, తంగళ్లపెల్లి రమేష్, దాడి రమేష్ యాదవ్, కోలా ప్రతాప్ గౌడ్, అమరావది సారంగపాణి, శనిగరపు సుమన్, చాగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఎస్ఐఆర్ కార్యక్రమం.. సార్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో బి ఎల్ ఓలు, బి ఎల్ ఏ -2ల కృషి మరువలేనిది



(లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు)కొందుర్గు: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) ప్రక్రియను కొందుర్గు మండలంలో పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు. మండలంలోని శ్రీరంగాపూర్ చిన్న ఎల్కిచర్ల పులుసు మామిడి గ్రామాల బిఎల్ఏ-2ల సమావేశంలో మాట్లాడుతూ, కొందుర్గు మండలంలో సార్ ప్రక్రియ దాదాపు పూర్తవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో క్షేత్రస్థాయిలో నిరంతరం శ్రమించిన బి ఎల్ ఓ లు, బిఎల్ఏ-2లు మరియు సంబంధిత అధికారుల కృషి మరువలేనిదని అన్నారు. ఓటర్ల వివరాల సవరణ, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించడం, ఓటరు జాబితాలో పారదర్శకతను తీసుకురావడంలో సార్ ప్రక్రియ ఎంతో కీలకమని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ఈ ప్రక్రియను పూర్తి చేయడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. సార్ ప్రక్రియ విజయవంతానికి సహకరించిన బి ఎల్ ఓలు, బిఎల్ఏ-2లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు మరియు సంబంధిత అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఓటు హక్కు పరిరక్షణ కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, నాయకులు కార్తీక్ యాదవ్, నర్సింలు, కుమ్మరి మల్లేష్, శ్రీశైలం, పవన్ కుమార్, గణేష్ రెడ్డి, వెంకటేష్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటలు మనిషిని ఒక మంచి వ్యక్తిగా తీర్చిదిద్దుతాయి.

వరంగల్ సిపి ఎన్.శ్వేత...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు02(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,ఆటలు మనిషిని ఒక మంచి వ్యక్తిగా తీర్చిదిద్దుతాయని వరంగల్ సిపి ఎన్.శ్వేత అన్నారు. తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అథ్లెటిక్ టెక్నికల్ ఆఫీసర్స్ సెమినార్ లో వరంగల్ సిపి ఎన్.శ్వేత ముఖ్య అతిథిగా పాల్గొనీ మాట్లాడుతూ వరంగల్ స్టేడియం చూడగానే చాలా సంతోషం అనిపించిందని, హైదరాబాద్ లాంటి పట్టణాలలో ఉన్న స్టేడియంలతో పోలిస్తే వరంగల్ లో ఉన్న క్రీడాకారులు అదృష్టవంతులు అన్నారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా అందుబాటులో క్రీడా మైదానం ఉందని అన్నారు. అన్ని రకాల క్రీడల అసోసియేషన్ ప్రతినిధుల తోడ్పాటు వల్లే స్టేడియం ఆటలకు అనుకూలంగా ఉందన్నారు. వరంగల్ జిల్లాలో ని క్రీడాకారులే కాకుండా ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో ఉన్న అనేకమంది క్రీడాకారులకు వరంగల్ లోని జెఎన్ఎస్ స్టేడియం ఉపయోగపడుతుందన్నారు. క్రీడల వల్ల మనిషికి క్రమశిక్షణ అలవడు తుందని, తద్వారా క్రమశిక్షణ గల సమాజాన్ని నిర్మించవచ్చు అన్నారు. ఆటలు మనిషిని ఒక మంచి వ్యక్తిగా తీర్చిదిద్దు తాయని, ఆటలతో శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. ఉత్తర తెలంగాణలో వరంగల్ ఎడ్యుకేషన్ హబ్ గా అభివృద్ధి చెందిందని, అదేవిధంగా స్పోర్ట్స్ హబ్ గా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాంతంలో క్రీడాకారులకు కొదవలేదని, సరైన అవకాశాలు కల్పిస్తే దేశ స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా ఉన్నత ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఆర్య వైశ్య సంఘం జాతీయ నాయకులు గట్టు మహేష్ బాబు చేతుల మీదుగా వరంగల్ సిపి కి స్పోర్ట్స్ ట్రాక్ సూట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కె .సారంగపాణి, ఆర్యవైశ్య సంఘం జాతీయ నాయకులు గట్టు మహేష్ బాబు, తెలంగాణ టెక్నికల్ అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ జగన్, హరిదాసు,వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

## బాబుల్ రెడ్డి నగర్ లో ఘనంగా భోనాల పండుగ.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): డప్పుల చప్పుళ్ళు.... పోతురాజుల విన్యాసాలు...అమ్మవార్లకు భోనాల సమర్పణలతో ఆశాడమాసం భోనాల ఉత్సవాలు ఆదివారం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో ఎంతో ఘనంగా జరిగాయి. బాబుల్ రెడ్డి నగర్ లోని పోచమ్మ తల్లి ఘటం ఊరేగింపు కార్యక్రమం రంగా రంగా వైభవంగా బజంత్రీలతో ఎంతో జరిగింది. అమ్మవారి ఘటాలను మల్లేష్ పోతురాజు తలపై పెట్టుకొని పోతురాజులు కిష్టప్ప రమేష్ బీరప్పలు ఆడుతుంటే భక్తులు మంత్రముగ్ధులై పోయారు. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో బోనలను సమర్పించి మేకపోతులు, కోడి పుంజులను హరమిచ్చి మొక్కులు తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాజీ కౌన్సిలర్ తో పాటు జిహెచ్ఎంసి మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్తా, ఉమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షులు సెంట్రింగ్ శంకర్, మల్లేష్, హనుమంతు, కాటేదాన్ డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను, బిజెపి సీనియర్ నాయకులు వెంకటరమణ గుప్తా, కిషోర్, రవి, అశోక్ కుమార్ సోమ, సందీప్, శేఖర్, శ్రీకాంత్, బాల్ రాజ్, శ్రీశైలం, రవి, రాజ్ కుమార్, సోను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఉన్న బంజారా భవనం అభివృద్ధి కి , మౌలిక సదుపాయలకు నా వంతు కృషి చేస్తా

వైరా గౌరవ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం, ఆగస్టు 2: లోకల్ గైడ్:ఖమ్మం : బంజార భవనంలో ఆదివాసి కాంగ్రెస్ పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ బిక్షపతి రాథోడ్ మరియు జి ఎల్ ఎస్ జేఏసీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్ ఆద్వర్యంలో బంజారు ల కుల పెద్దలు , గిరిజన లంబాడీ ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘాల సమక్షంలో బంజార ఆత్మీయ సన్నాహక సమావేశాని ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా గౌరవ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజార సమాజం విద్య , ఉద్యోగం , సామాజిక అభివృద్ధి రంగాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు . సమాజ అభివృద్ధికి ఉద్యోగులు , ఉపాధ్యాయులు , యువత , కుల పెద్దలు అందరూ ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు . గిరిజనుల సంక్షేమం , విద్య , ఉపాధి అవకాశాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు . గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు వారి ఆర్థిక , సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు . బంజార సమాజ ఐక్యతే వారి బలమని , సమాజ ప్రయోజనాల కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు . సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి , వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు . ఈ సమావేశాన్ని ఉద్దేశించి వచ్చిన బంజర నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ లో ఏజెన్సీ ప్రాంత జిఓ నంబర్ 3 గురించి ప్రస్తావించి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లను ఒప్పించి ఏజెన్సీ ప్రాంత గిరిజనుల ప్రాణ వాయువు అయినా జిఓ 3 స్థానంలో కొత్త జిఓ వచ్చేలా అసెంబ్లీ లో తీర్మానం చేయించాలని కోరారు . జిఓ 33 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 10% ఎస్టీ రిజర్వేషన్ పకడ్బందీగా అమలు చూడాలని అన్నారు . ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న బంజారా భవన్ డెవలప్ మెంట్ కోసం 10 కోట్లు బడ్జెట్ కేటాయించేలా చూడాలని కోరారు . గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా కేంద్రాలలో ఉద్యోగ అవకాశం కోసం ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని తెలిపారు . ప్రతిది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోత్ రామారావు , భూక్యా వీరభద్రం , బానోత్ కిషన్, ఇస్లావత్ భీముడు , ఇస్లావత్ ప్రతాప్ , బాల్ సింగ్ , మంగిలాల్ జాదవ్ , పోరిక రాము, సాయి నాయక్ , సుశీల , దేవ్ లా నాయక్ , నగేష్ , బన్సీలాల్ , ఈర్య , బానోత్ రామ్ మూర్తి , దేవేందర్ , శ్రీను , చౌహాన్ , నాగు , తులసీరామ్ , బాలాజీ నాయక్ , శంకర్ , భద్రు నాయక్ , కృష్ణ , వీరన్న , వెంకన్న , ఈర్య , రవి , నరేష్ , కిషోర్ , గిరిజన లంబాడీ ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు , కుల పెద్దలు , ప్రజాప్రతినిధులు , నాయకులు , యువత మరియు పెద్ద సంఖ్యలో బంజార సమాజ సభ్యులు పాల్గొన్నారు .

## ప్రజా సమస్యలపై సమరభేరి మోగించాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలి : సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబాబు






ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి), ఆగస్టు 2: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత, విద్యార్థులు, కార్మికులు ఐక్యంగా సమరభేరి మోగించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబాబు పిలుపునిచ్చారు. ఆదివారం కారేపల్లి మండల కేంద్రంలోని విద్యాన్ స్కూల్లో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కారేపల్లి మండల మహాసభ ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వి ఎ ల వ ు య ్యా య ు ని విమర్శించారు.పార్లమెంట్ సాక్షిగా ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ మాటను నిలబెట్టుకోలేదని ఆయన మండిపడ్డారు. రైల్వే శాఖలోనే సుమారు 65 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ నోటిఫికేషన్లు విడుదల చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ శాఖల్లో కొత్త నియామకాలు లేకుండా కేవలం పదవీ విరమణలతోనే వ్యవస్థ కొనసాగుతోందని అన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ హామీని అమలు చేయలేదని ఎర్రబాబు విమర్శించారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక యువత నిరాశకు గురై గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలవుతూ దారితప్పుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళలపై పెరుగుతున్న దాడులకు కూడా నిరుద్యోగం ఒక ప్రధాన కారణంగా మారుతోందని పేర్కొన్నారు.నిరుద్యోగులందరికీ ఉద్యోగం లభించే వరకు నిరుద్యోగ భృతి అందించాలని, ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలన్నింటినీ వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించి ఆదుకోవాలని కోరారు. కార్మికుల హక్కులను హరించే చట్టాలను రద్దు చేసి, వారికి సరైన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించి, వృద్ధులు, పింఛనుదారులకు ప్రతి నెలా సకాలంలో పెన్షన్లు అందించి సామాజిక భద్రత కల్పించాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువత, విద్యార్థులు, కార్మికులు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎర్రబాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సీపీఐ నాయకులు ఉంగరాల సుధాకర్, రావి శివరామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటుకల రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దోజు శ్రావణ్ కుమార్, మండల పార్టీ సీనియర్ నాయకులు తాతా వెంకటేశ్వర్లు, చెన్నంశెట్టి భూషయ్య, పుచ్చకాయల శ్రీనివాసరావు, గోకర సైదులు, రాజేష్, బొమ్మగాని మహేష్, కేతావత్ రవి, బొమ్మల కృష్ణ, కర్ణ కుమార్, ఈసం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో..

రాంనగర్ కాలనీ రామస్వామి దేవాలయం నాగర్ కర్నూల్ జిల్లా నందు తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా నియమితులయ్యారు




హైదరాబాద్ ఆగస్ట్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో..:02-08-2026 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు రాంనగర్ కాలనీ రామస్వామి దేవాలయం నాగర్ కర్నూల్ జిల్లా నందు తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా నియమించడం జరిగింది.గౌరవ అధ్యక్షులు కల్వరాల శ్రీనివాసులు అధ్యక్షులు దొడ్ల అనిల్ కుమార్ ,ఉపాధ్యక్షులుమనిగిల్లా వెంకట్రాములు ప్రధాన కార్యదర్శి నర్సాయిపల్లి శ్రీనివాసులు,కోశాధికారిపంతులచంద్రమౌళి,సలహాదారులు జె శ్రీనివాసులు, ఈ కార్యక్రమం సందర్భంగా అధ్యక్షులు దొడ్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ కమిటీని ఏకగ్రీవంగా నియమించుకోవడం చాలా సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు అందరం కలిసికట్టుగా అన్ని కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తామని వారు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర మంగళవాద్య కళాకారుల సంఘము రి.నెం.570/2018

## అబాకస్ ద్వారా విద్యార్థుల్లో వేగవంతమైన ఘనన నైపుణ్యాలు.

అబాకస్ అంక గణితంలో నల్లగొండ విద్యార్థుల ప్రతిభ.

నల్లగొండ టూ టౌన్ సిఐ ఆదిరెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.అబాకాస్ శిక్షణ ద్వారా పిల్లల్లో ఏకాగ్రత జ్ఞాపకశక్తి వేగవంతమైన గణన నైపుణ్యాలు పెరుగుతాయని నలగొండ టూ టౌన్ సిఐ కె ఆదిరెడ్డి తెలిపారు .ఆదివారం నల్లగొండలోని ఎస్ఐపి అబాకస్ లో ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన ప్రాడాజీ పోటీలో నల్లగొండ నుంచి పాల్గొన్న విద్యార్థులకు అద్భుత ప్రతిభ కనబరిచారు వారికి నేడు సిఐ ఆది రెడ్డి గారు ట్రోఫీలు అందజేసి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబాకస్ ద్వారా పిల్లలలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్య లో రాణించాలని అన్నారు. మాదక ద్రవ్యాల కు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థుల నడవడిక ఉండాలని అన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వవద్దని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. సోషల్ మీడియాకు దూరంగా పిల్లలు ఉండాలని అన్నారు.నల్లగొండ అబాకస్ ఇంచార్జి భవానీ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో రన్నరపుగా రిషిదర్ ,హరిణి, విరాట్ అజితేష్ రెడ్డి, మరియు ముప్పై ఐదు మంది విద్యార్థులకు రాష్ట్ర అవార్డులు వచ్చాయని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ గా నల్లగొండలో అబాకస్ ఇనిస్ట్యూట్ నడుస్తుందని అన్నారు. విద్యార్థులు వేగవంతమైన లెక్కలు చేస్తారని అన్నారు. అబాకస్ ద్వారా కాన్సన్ట్రేషన్ మెమరీ పవర్ పెరుగుతుందని ఇది స్కూల్ ఎడ్యుకేషన్ కు సపోర్టుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా దేవేందర్ రెడ్డి యశ్వంత్ ,యూవిన్ రెడ్డి, స్వాతి కృష్ణ,గిరిబాబు ఎల్లయ్య వెంకటరెడ్డి, పరమేష్ కృష్ణ సుధీర్ రెడ్డి అబ్బాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మాణిక్యారం--మొట్లగూడెం రహదారి దుస్థితిపై సీపీఎం డిమాండ్

జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి) : లోకల్ గైడ్, ఆగస్టు 2: మాణిక్యారం నుంచి మొట్లగూడెం వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వెంటనే రహదారి మరమ్మతు పనులు చేపట్టాలని సీపీఎం మాణిక్యారం గ్రామ శాఖ, సింగరేణి మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రతిరోజూ ఈ రహదారిపై ప్రయాణిస్తున్నప్పటికీ, రహదారి గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారిందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా గుంతలు మరింత పెరిగి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రహదారి దుస్థితి కారణంగా అత్యవసర సేవలు కూడా ఆలస్యమవుతున్నాయని, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి నాణ్యమైన రహదారి నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని కోరారు.ఈ సందర్భంగా సీపీఎం మాణిక్యారం గ్రామ శాఖ, సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో రహదారి మరమ్మతుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని, సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.

## ఆలూరు కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియం,హైదరాబాద్ లో సినీ గాన విభావరి మరియు ఇంటర్నేషనల్ బుక్ అఫ్ డైమండ్ రికార్డును నేపథ్య గాయని జానకి, దర్శకులు,బాలు మహేంద్ర,భాగ్యరాజ్ స్మృతిలో ఫౌండర్,అధ్యక్షులు డా.ఆలూరి విల్సన్ గారి నిర్వహణలో ఇంటర్నేషనల్ బుక్ అఫ్ డైమండ్ రికార్డు అవార్డును సినీ గాయని, సంఘ సేవకురాలు డా. ఇందిర గారికి సామాజిక , గాన కళా సాంస్కృతిక సామాజిక కళా సేవలను గుర్తించి రికార్డు ను అందజేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ గీత రచయిత, గాయకుడు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ సభ్యులు దరువు అంజన్న , మా ఈసీ సభ్యులు,సినీ నటులు చింతకుంట మాణిక్ రావు,సిటీ సివిల్ కోర్ట్ సీనియర్ సూపరింటెండెంట్ పీ.వీ.పీ అంజనీ కుమారి,విజయచిత్ర ఈ పేపర్ ఎడిటర్, నిర్మాత, దర్శకులు విజయకుమార్ అతిథులుగావిచ్చేసి రికార్డ్ ను అందజేశారు. ఈ సందర్భంగా రికార్డు హోల్డర్ ఇందిర మాట్లాడుతూ రికార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, నా భాద్యతను మరింత పెంచిందని మునుముందు ఇదే స్ఫూర్తి తో భవిష్యత్ లో మరెన్నో అవార్డులు, రికార్డులు, రివార్డులు అందుకొని ముందుకు వెళ్తానని తెలిపారు. ఇందిర గారు నిర్వహించిన సినీ గాన విభావరి శ్రోతలను అలరించింది.

## తాళం వేసిన ఇంటికి కన్నం వేసిన దొంగలు... 70గ్రాములు బంగారం,2లక్షల నగదు అపహారణ...




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 05జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలో అరగిద్ద గ్రామంలో తాళం వేసిన ఇంటికి కన్నం పవేసిన దొంగలు 70గ్రాముల బంగారం,2లక్షలు రూపాయలు నగదు అపహారణకు గురైనట్లు ఇంటి యజమాని వాపోయాడు.సంఘటన స్థలానికి డీఎస్పీ మొగిలయ్య,సీఐ టంగుటూరి శ్రీనివాస్ చేరుకుని పరిశీలించారు..ఇంటి యజమాని ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ టంగుటూరి శ్రీనివాస్ తెలిపారు...

## అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి

ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి

నర్సప్పగూడలో వైభవంగా మహంకాలమ్మ బోనాల మహోత్సవం

హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



(లోకల్ గైడ్ షాద్నగర్ )రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో మహంకాల్లమ్మ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగని,తెలంగాణ రాష్ట్ర విశిష్ట సంస్కృతికి,ఆచార సాంప్రదాయాలకు అద్దం పడుతుందని ఆయన కొనియాడారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ సిద్ధయ్య,మాజీ ఉపసర్పంచ్ శేఖర్,బీఆర్ఎస్ నాయకులు జంగిలి కుమార్, కర్ణప్ప,శంకరయ్య,మల్లేష్, బంతరం క్రిష్ణ,గోపాల్,యాదయ్య, మహేందర్,సాయిలు,క్రిష్ణ,శ్రీనివాస్ బాలప్ప, రాములు, రాజు,యాదగిరి,కురుమ కులస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లారెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేసిన పోలీస్ అధికారులు




అల్లంపూర్ నియోజకవర్గం అయిజ మండలం పులికల్ గ్రామం శివారు వద్ద అక్రమంగా తుంగభద్ర నది నుండి ఇలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా పోలీసుల దాడి పులికల్ గ్రామ సమీపంలో అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న అయిజ పోలీసు అధికారులు, రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముందుకొచ్చిన ఇషా ఇన్రా్ఫా ప్రైవేట్ లిమిటెడ్.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 2జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ముందుకొచ్చిన ఈశా ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబానికి అండగా ఈశా ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ముందుకొచ్చింది. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారుడికి సమస్త తరఫున రూ.5 లక్షల వ్యాయామంతో ఇందిరమ్మ ఇంటిని నిర్మించి అందించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు గృహ నిర్మాణంలో చేయూతన అందించడం సామాజిక బాధ్యతతో భాగమని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి, మరియు ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ప్రజలు, లబ్జిదారులు ప్రజా ప్రతినిధులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంత్య క్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్టు 2జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామ పంచాయతీకి చెందిన గుర్రంపల్లి యాదయ్య గౌడ్ (56) సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి, ఒతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండ్ల అనుష మల్లేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, డిప్యూటీ సర్పంచ్ యాదయ్య, గుల్ల వెంకట రాములు, గుర్రంపల్లి ఆంజనేయులు గౌడ్, గుర్రంపల్లి వెంకటేష్ గౌడ్, తాళ్ల గద్ద రాజు గౌడ్, గుర్రంపల్లి రాజు గౌడ్, దొప్ప కేశవులు, హరీష్ గౌడ్ మరియు గ్రామస్తులు, యువసేన సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
జనరల్ న్యూస్
సోమవారం - 03- ఆగస్టు- 2026

## తాత్కాలికంగా నిర్మించిన కంచె, ఖాళీ స్థలముపై గ్రామపంచాయ తీ అనుమతులు ఎందుకని గ్రా మస్తుల ఆరోపణ.

-ఖాళీ స్థలము ఎవరు ఆక్రమించ కుండా,ప్రభుత్వ అవసరాలకు ప నికొస్తుందని కంచె ఏర్పాటు....



నారాయణపేట జిల్లా --(ప్రతినిధి02 ) నారాయణ పేట జిల్లా, ధన్వాడ మండలం,గున్ ముక్కుల గ్రామం లో గల ఎస్సీకాలనీలోని ప్రభుత్వ ఖాళీ స్థలానికి రక్షణ కల్పించే ఉ ద్దేశంతో కంచె ఏర్పాటు చేశామని గ్రామస్తుల ఆరోపణ. ఈసందర్భం గా గ్రామస్తులు పలువురుమాట్లా డుతూ....ఈస్థలాన్ని






ఎవరైన వ్య క్తిగతంగా ఆక్రమించకుండా, భవి ష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు ఇతర ప్రజా ప్రయోజనాలకు ఉప యోగ పడు తుందన్న లక్ష్యం తో కంచె ఏర్పాటుచేశామనిఅన్నారు గ్రామ ఉపసర్పంచ్ నర్సింలు ఈ విషయం రాజకీయ కోణంలో తీ సుకు వెళ్లాలని భావిస్తున్నారని, గ్రామ ఉప సర్పంచ్ గ్రామస్తులపై న లేని పోని ఆరోపణలు చేస్తూ,గ్రామము అభివృద్ధి దిశగా ఆలో చన లేకుండ,ప్రతి చిన్న విషయా నికి అడ్డు పడుతూ,స్వార్థ బుద్ధి తో వ్యవహరిస్తున్నారని తెలిపా రు.ఈ విషయంలో ఉపసర్పంచ్ వ్యక్తంచేస్తున్న అభ్యంతరాలు వా స్తవ పరిస్థితులకు విరుద్ధంగా ఉ న్నాయని,గ్రామ ప్రజల ప్రయోజ నాల దృష్ట్యా ప్రభుత్వ ఆస్తిని కా పాడే చర్యలను రాజకీయ కోణం లో చూడటం సమంజసంకాదని,ఎవరైనా ఈ స్థలంపై హక్కుఉంద ని భావిస్తే, సంబంధిత రెవెన్యూ పంచాయతీ శాఖ ద్వారా చట్టబ ద్ధ మైన ఆధారాలు సమర్పించ వచ్చని,సంబంధిత అధికారులు తీసుకునే నిర్ణయాన్ని గ్రామ పం చాయతీ గౌరవిస్తుందని,గ్రామ ప్ర జలు అపోహలకు లోనుకాకుండ వాస్తవాలను తెలుసుకుని సహక రించాలని సంబంధిత అధికారు లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో అఖిల పక్ష పార్టీల నాయ కులు,కాలనీవాసులు, పాల్గొన్నా రు.

## విద్యుత్ శాఖ ఏఈ సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగంపై అవగాహన



మానకొండూర్ ఆధి జూలై 2 మానకొండూర్ మండలం పచ్చునూరు సబ్ స్టేషన్ సమీపంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగంపై ప్రజలకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.మాన కొండూర్ ఏఈ మాట్లాడుతూ.....సబ్ స్టేషన్ లో విద్యుత్ ఉత్పత్తి అయ్యే విధానం,దాని పనితీరు, వినియోగంపై సుచనలు చేశారు.వర్షకాలం నేపథ్యంలో గృహ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని, పిల్లలను విద్యుత్ కు దూరంగా ఉంచి తడి చేతులతో స్విచ్ బోర్డులను తాక రాదని ఎక్కడైన విద్యుత్ వైర్లు తెగిన సంధ్బంలో విద్యుత్ అధికారులకు తెలిపి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ సత్యనారాయణ కోరారు.కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, డైరెక్టర్ దాసరి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ బుర్ర శ్రీదర్ గౌడ్, నాయకులు కనకం అశోక్ కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్,మాతంగి సహదేవ్ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వ్యవసాయం -పశు పోషణపై ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డికి ప్రత్యేక శ్రద్ధ

ఆదివారం తన వ్యవసాయ పొలంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పర్యాటన



వనపర్తి జిల్లా ప్రతినిధి బాలరాజు 2 ఆగస్టు ఆదివారంఒవైపు ఎమ్మెల్యేగా సమర్థవంతమైన పాలన చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూనేమరోవైపు వ్యవసాయంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డివనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం తన వ్యవసాయ పొలానికి



వెళ్లారు.అక్కడ చేపడుతున్న వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించారు.ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా ఆయిల్ పామ్ సాగు ఏర్పాటు చేయనున్న పొలాన్ని పరిశీలించి, భూసార పరిస్థితులు, సాగుకు అనుకూలత, చేపట్టాల్సిన ఏర్పాట్లపై సిబ్బందితో చర్చించారు.అనంతరం ఎంతో ప్రేమగా పెంచుకుంటున్న ఆవుల వద్దకు వెళ్లి స్వయంగా అరటిపండ్లు తినిపించారు.వాటి ఆరోగ్య పరిస్థితి, పోషకాహారం, సంరక్షణ విధానాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పశువుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సమయానికి మేత, పోషకాహారం, తాగునీరు, వైద్య పరీక్షలు అందేలా చూడాలని సూచించారు.వ్యవసాయ క్షేత్రంలో ప్రతి పనిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, పశువుల సంరక్షణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు

## రాజేందర్ రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శ



మానకొండూర్ ఆగస్ట్ 2 ప్రతినిధి కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి మాజీ సర్పంచ్ భర్త బేతెల్లి రాజేందర్ రెడ్డి ఆత్మాహత్య చేసుకోగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం రాజేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.రాజేందర్ రెడ్డి పిల్లల చదువు బాధ్యతను తీసుకుని అన్ని విధాలా అండగా ఉంటానని భరోసానిచ్చారు .రాజేందర్ రెడ్డి సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేలా ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పార్టీ నియోజకవర్గ పలువురు నాయకులు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

# దమ్మపేట ప్రగతికి రూ. 1.10 కోట్లు కేటాయింపు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 02 ( :గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె





ఆదినారాయణ అన్నారు.ఆదివారం దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఆయన విస్తృతంగా పర్యటించారు. "హలో శుభోదయం" కార్యక్రమంలో భాగంగా రూ. 1.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఆధునిక కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించే నిధులను రూపాయి కూడా వృథా కాకుండా పూర్తి ప్రణాళికతో వినియోగిస్తున్నామని తెలిపారు. దమ్మపేట గ్రామ పంచాయతీని నియోజకవర్గంలోనే ఒక ఆదర్శవంతమైన మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో రవాణా, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఏ ప్రాంతానికి ఎలాంటి అవసరాలు ఉన్నాయో ముందే గుర్తించి అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసి నిధులు వ్యయం చేస్తున్నామని వివరించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంలో రాజీ పడేది లేదని అధికారులకు స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. దమ్మపేట పరిధిలోని అంతర్గత రహదారుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వివిధ వీధుల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలందరికీ సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడేలా అన్ని వసతులతో కూడిన నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్ దస్తగీర్ మాతృమూర్తిని పరామర్శ పర్యటనలో భాగంగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఎస్కే దస్తగీర్ మాతృమూర్తి ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం తీసుకుంటున్న జాగ్రత్తల గురించి ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని, ఆరోగ్య విషయంలో ఎలాంటి అవసరమున్నా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## దమ్మపేటలో జనసేన 'జన జాతర' - భారీ బైక్ ర్యాలీతో మార్మోగిన పట్టణం...





అశ్వరావుపేట ఆర్సి జనసేన పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం దమ్మపేటలో అత్యంత వైభవంగా జరిగింది. భారీ బైక్ ర్యాలీ, వేలాది మంది జనసైనికుల హాజరుతో దమ్మపేట పురవీధులు 'జై జనసేన' నినాదాలతో మార్మోగాయి.మండల కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు ఎస్కే రహీం నేతృత్వం వహించారు. నియోజకవర్గ నలుమూల నుంచి వందలాది మంది జనసైనికులు, యువకులు, మహిళలు తరలివచ్చారు.కార్యక్రమానికి ముందు మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన జెండాలు చేతబూని వందలాది మోటార్ సైకిళ్లతో సాగిన ఈ ర్యాలీలో 'జై జనసేన', 'పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలు మారుమోగాయి. అనంతరం అందరూ ఫంక్షన్ హాల్ లోని సభా ప్రాంగణానికి చేరుకున్నారు. హాల్ ప్రాంగణం అంతా జనసేన జెండాలతో నిండిపోయింది.

### గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం: గడల శ్రీనివాసరావు

ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ముఖ్య నాయకులు గడల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీని నియోజకవర్గంలో బలమైన శక్తిగా తీర్చిద్దాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి కమిటీలను బలోపేతం చేయాలని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. జనసేన అధినేత ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ప్రజా సమస్యలపై జనసేన ఎల్లప్పుడూ రాజీలేని పోరాటం చేస్తుందని, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

### అందరి సహకారంతో ముందుకు: ఎస్కే రహీం

కార్యక్రమ నిర్వాహకులు, మండల అధ్యక్షుడు ఎస్కే రహీం మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసిన నియోజకవర్గ జనసైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును ప్రతీ గ్రామానికి తీసుకెళ్తామని, ప్రజాపక్షాన నిలబడి మరిన్ని సేవా కార్యక్రమాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని వివరించారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో మండల, నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు ప్రసంగించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి యువత, మహిళలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేశారు.

## గద్దర్ మూడో వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ.

అంబేద్కర్ జీవిత చరిత్ర ఆయన కృషిని పాఠ్యపుస్తకంలో చేర్చాలి.

భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షు.




ఆగష్టు 2 .మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి మహంకాళి భిక్షు భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 105 వ జ్ఞానమాలా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గద్దర్ కుమారుడు సూర్యం, ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడవ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మాజీ డిప్యూటీ మే, రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్, గడ్డం శ్రీనివాస్,, కళాకారులు గడ్డం గిరి, యాదగిరి, కృష్ణ, బిక్షు, కార్మికులు తదితరులు పాల్గొని ఆగస్టు 6న రవీంద్ర భారతిలో జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## దాట్ల సత్యనారాయణ చిత్రపటానికి మానస నాని ఘన నివాళి




అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 02:ఇటీవల మరణించిన దాట్ల సత్యనారాయణ దశదిన కర్మ కార్యక్రమంలో మానస నాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 వేడుకలు ఘనంగా నిర్వహించాలి - ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 02 ): ప్రభుత్వ పథకాలు సక్రమంగా ప్రజలకు చేరాలంటే అధికారుల పాత్ర చాలా కీలకమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు.శనివారం అశ్వారావుపేట క్యాంపు కార్యాలయంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు మరియు అభివృద్ధి పనులపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, అటవీ శాఖ అధికారులు, గృహ నిర్మాణ శాఖ



అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేపడుతున్న పనుల్లో ఎలాంటి అలసత్వం వహించవద్దని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు.అనంతరం స్థానిక మినీ స్టేడియంలో ఆగస్టు 15 వేడుకల నిర్వహణ కోసం చేపడుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# జనరల్ న్యూస్

సోమవారం - 03 - ఆగష్టు- 2026

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్మిక నాయకుడు మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ




రామగిరి, ఆగష్టు 02 లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో క్లబ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, ప్రముఖ కార్మిక నాయకుడు, టిబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు లయన్ మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మిర్యాల రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ లయన్స్ క్లబ్ బ్రాడ్జ్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సేవా దృక్పథం, నాయకత్వం, సమాజం పట్ల ఉన్న అంకితభావాన్ని సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, మిర్యాల రాజిరెడ్డి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూనే సమాజ సేవలో విశేష సేవలందిస్తున్నారని అన్నారు. సమాజ సేవతో పాటు కార్మిక సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న ఆయన సేవా స్ఫూర్తి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భగవంతుడు ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం ప్రసాదించి మరెన్నో సంవత్సరాలు సమాజానికి సేవ చేసే అవకాశం కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి కాటం సత్యం, కోశాధికారి టివి సురేష్ బాబు, పాస్ట్ ప్రెసిడెంట్లు మొల్కురి శ్రీనివాస్, మేకల మారుతి క్లబ్ చైర్పర్సన్, ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి లు పాల్గొని మిర్యాల రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించగా, సభ్యులు ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పింగలి వెంకయ్య జయంతి,స్నేహితుల దినోత్సవ వేడుకలు..




మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్ట్ 2 మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని భారతీ విద్యా నికేతన్ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ తెలిపారు. స్నేహితుల దినోత్సవ విశిష్టత గురించి, ముఖ్యంగా స్నేహం గురించి విద్యార్థులకు వక్తలు వివరించారు. విలువైన స్నేహితులను సంపాదించుకోవడం చాలా ముఖ్యమని సూచించారు. దీంతోపాటు జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలను సైతం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తమ స్నేహితులకు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు అందించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. సందర్భంగా పాటలు పాడిన విద్యార్థులు, ఉపన్యాసం అందించిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వాసవియన్ పోర్ స్టార్ కెసిజిఎఫ్ జిల్లా జాయింట్ ట్రెజరరీ మనసాని నాగరాజు, మాజీ గవర్నర్ కల్వ శ్రీనివాస్ ,మాజీ ట్రెజరర్ దొంత లక్ష్మణ్, వాసవీ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొత్త ఆంజనేయులు,కోశాధికారి తాలంపల్లి పవన్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు తాళంపల్లి అరవింద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



హిందూపురం, ఆగస్టు 2 శ్రీ సత్యసాయి జిల్లా తిమ్మాపురం సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు.మృతుడు నడిపి వెంకటేష్ (50)గా గుర్తించారు.ఆయన కుటుంబ సభ్యుల్లో భార్య లక్ష్మీదేవి, కుమారులు మురళి మరియు నరసింహమూర్తి ఉన్నట్లు సమాచారం.గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన వాహనం కోసం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే విరూపాక్షి అక్రమ అరెస్ట్ కూటమి ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనం - మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 2రాత్రి వేళ తలుపులు బద్దలు కొట్టి, సీసీ కెమెరా హార్డ్ డిస్కులు ఎత్తుకెళ్లడం అరాచకంసిట్టింగ్ ఎమ్మెల్యేను కరుడుగట్టిన నేరస్థుడిలా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేచిప్పగిరి పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే విరూపాక్షిని కలిసి ధైర్యం చెప్పిన అనంత వైసీపీ నేతలుఆలూరు వైసీపీ ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి, ఆయన కుమారుడు చంద్రశేఖర్ లను పోలీసులు అర్ధరాత్రి వేళ అత్యంత దౌర్జన్యంగా, అక్రమంగా అరెస్టు చేయడాన్ని మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య తీవ్రస్థాయిలో ఖండించారు. చిప్పగిరి పోలీస్ స్టేషన్ లో అక్రమ నిర్బంధంలో ఉన్న ఎమ్మెల్యే విరూపాక్షిని తలారి రంగయ్య, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాపరెడ్డి తదితరులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు, ఆయన కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇటువంటి అక్రమ అరెస్టులకు, ప్రభుత్వ బెదిరింపులకు భయపడాల్సిన పనిలేదని, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం పూర్తిగా కక్షసాధింపు రాజకీయాలకు తెరలేపింది. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత (రాత్రి 2.45 గంటల సమయంలో) ఒక సిట్టింగ్ ఎమ్మెల్యే నివాసంపై భారీగా పోలీస్ బలగాలను మోహరించి, ఇంటి తలుపులు బద్దలుకొట్టి దౌర్జన్యంగా లోపలికి ప్రవేశించడం అత్యంత హేయమైన చర్య. కరుడుగట్టిన నేరస్థుడి తరహాలో ఒక ప్రజాప్రతినిధిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు.పోలీసులు తమ అరాచకాలను, చట్టవిరుద్ధ చర్యలను కప్పిపుచ్చుకోవడానికి ఎమ్మెల్యే నివాసంలోని సీసీటీవీ కెమెరా హార్డ్ డిస్కులను కూడా దౌర్జన్యంగా ఎత్తుకెళ్లడం చూస్తుంటే, దీని వెనుక అధికార పార్టీ పెద్దల కుట్ర స్పష్టంగా కనిపిస్తోంది. పచ్చ చొక్కాల ఒత్తిళ్లకు లొంగి,ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారుల తీరు తీవ్ర ఆందోళనకరం.వైసీపీ నాయకులను, కేడర్ ను భయభ్రాంతులకు గురిచేసి రాజకీయంగా లబ్ధి పొందాలనే కుట్రలో భాగమే ఈ అరెస్ట్. చట్టాన్ని ఉల్లంఘించి అక్రమ అరెస్టులకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఎమ్మెల్యే విరూపాక్షిని, ఆయన కుమారుడిని ప్రభుత్వం వెంటనే బేషరతుగా విడుదల చేయాలి. ఇటువంటి అరాచక పాలనపై వైసీపీ శ్రేణులు ఐక్యంగా న్యాయపోరాటం చేస్తాయి.అని తలారి రంగయ్య హెచ్చరించారు.



## కులం అంతు చూద్దామా?" డా.దేవరాజు మహారాజు . ఇది చదివిన తర్వాత మనసు బరువెక్కుతుంది కులం అంతు చూద్దామా? ఇంకా ఎన్ని బూట్ల దెబ్బలు?



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 2:"ఇది 21వ శతాబ్దమా? లేక మను ధర్మ యుగమా?"2023లో కూడా గ్రామాల్లో "కులం పేరుతో తిట్టడం, గుడికి రానివ్వకపోవడం, నీళ్లు ముట్టనివ్వకపోవడం" జరుగుతోందని ఆయన రాసారు. 1. రాజ్యాంగం ఒక పక్క – కులం ఇంకో పక్కరాజ్యాంగం అందరికీ సమాన హక్కులు ఇచ్చింది. కానీ వాస్తవంలో? హిందూపూర్ సి ఐ బూటు కాలుతో కొట్టడం, బ్రహ్మసముద్రంలో డ్రైనేజీ కబ్జా, బేలుగుప్పలో విద్యుత్ స్తంభం సమస్య... ఇవన్నీ కులం పేరుతోనే. అధికారి కుర్చీలో కూర్చున్నా, మనసులో కులం అహంకారం పోలేదు. "మీరు ఎస్ సి లు, మీకు ఇంతే" అనే భావనే ఇంకా బతికే ఉంది. 2. విద్య, ఉద్యోగం వచ్చినా కులం పోలేదు చదువుకున్నా, ఉద్యోగం వచ్చినా గ్రామానికి వెళ్తే "ఆ కులం వాడు" అనే ముద్ర ఉంటుంది. గుడిలోకి రానివ్వరు, ఫంక్షన్ కి పిలవరు, కూర్చోమన్నా దూరంగా కూర్చోబెడతారు. ఇది శారీరక దాడి కంటే పెద్ద మానసిక హింస. 3. పరిష్కారం ఏంటి? "అంతు చూడడం" అంటే 1. చట్టాల కఠిన అమలు: ఎస్.సి ఎస్.టి అట్రాసిటీ కేసు నమోదు చేయని పోలీస్ పై కూడా కేసు పెట్టాలి. 2. సామాజిక చైతన్యం: మన పిల్లలకు చిన్నప్పటి నుండే "కులం లేని స్నేహం" నేర్పాలి. మీరు పంపిన ఫ్రెండ్షిప్ డే ఫోటో లాగా. 3. ప్రశ్నించే గొంతు: అన్యాయం జరిగినప్పుడు వీడియో తీయాలి, జె.ఎ.సి గా ఏకం కావాలి, ప్రభుత్వాన్ని నిలదీయాలి.ఇంకా ఎంతకాలం ఈ అవమానాలు?కులం అనే క్యాన్సర్ కి ఆపరేషన్ చేయాల్సిన టైం వచ్చింది. మందులతో కుదరదు. ప్రతి దళితుడు, ప్రతి నిజమైన మనిషి గొంతు కలిపినప్పుడే కులానికి అంతు కనిపిస్తుంది.కులం చూడకుండా మనిషిని చూసే రోజు వచ్చేదాకా మన పోరాటం ఆగదుజేఏసీ చెలిమప్ప ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షులు కళ్యాణదుర్గం

## ఎపి ఎం.ఆర్.పి.ఎస్ అక్షరం అభివృద్ధి ఆత్మగౌరవం రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఆదేశాలు మేరకు



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 2కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షులు డాబా రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆఫీస్ ప్రెస్ ధర్మ,పోరాట,దీక్ష. నియోజవర్గం అధ్యక్షులు పిలుపునివ్వడం జరిగింది దీక్ష తరలిరావాలని కోరడమైనది మీట్ పెట్టి పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగింది ప్రెస్ మీట్ కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి గుబనపల్లి నాగరాజ్,జిల్లా,వర్కింగ్,ప్రెసిడెంట్ మీనగా ఓబులేష్.చలో విజయవాడ ధర్మ పోరాట దీక్ష కొరకు మండల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు ధర్మ పోరాట దీక్ష జరగబోయే సభకు విజయవంతం చేయవలసిన కోరడం జరిగింది ఇన్చార్జి సత్యసాయి జిల్లా ఇంచార్జ్ బండమీద పల్లి నాగరాజు తాలూక అధ్యక్షులు రవీంద్ర ప్ప తాలూకా అధికార ప్రతినిధి హనుమంతరాయుడు తాలూకా కోశాధికారి దుర్గాప్ప కళ్యాణదుర్గం అధ్యక్షుడు సాకే హరిబ్రహ్మసముద్రం మండలం అధ్యక్షుడు రమేష్ సెట్టూరు మండల అధ్యక్షుడు సురేష్ కమ్మదూరు మండలం అధ్యక్షుడు కిరణ్ కుందుర్పి మండలం అధ్యక్షుడు దేవరాజ్ కార్యకర్తలు సెట్టూరు మండల ఉపాధ్యక్షుడు రవి శెట్టూరు కార్యదర్శి మనోజ్ ములకలేడు శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది

## సీపీఐ పాదయాత్రలు జయప్రదం చేయండి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక పాలన నిరసిస్తూ చలో ఢిల్లీ




గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 2 ( కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆగస్టు 6 నుంచి 15 వ తేదీ వరకునిర్వహిస్తున్న పాదయాత్రలు, ప్రచార ఆందోళనలు కార్యక్రమాన్ని ద్వారక తిరుమల మండలంలో జయప్రదం చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. సెప్టెంబరు 1 న 'చలో దిల్లీ' కార్యక్రమాన్నిజయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆదివారం నాడు ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం లో సిపిఐ తలపెట్టిన పాదయాత్ర మరియు చలో ఢిల్లీ గోడ పత్రికలను సిపిఐ మండల కార్యదర్శి గోలిమే బాల యేసు ఆధ్వర్యంలో సిపిఐ కార్యకర్తలతో బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో 12 సంవత్సరాలుగా ఎన్డీఏ ప్రభుత్వం,రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందాయని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారా లేదా? అనేది ప్రజలు ప్రజాప్రతినిధులను ప్రశ్నించాలని ఆయన కోరారు. జిల్లాలో మెట్ట ప్రాంత వరప్రదాయిని చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఈ నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు,అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 6 నుంచి 15 వ తేదీవరకు నిర్వహించే పాదయాత్రలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనికోరారు.సీపీఐ ద్వారక తిరుమల మండల కార్యదర్శి గోలిమే బాల యేసు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.వికసిత్ భారత్ జి రాం జీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ద్వారకాతిరుమల మండలంలో ఇంటి స్థలం లేని పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇట్టి నిర్మాణానికి 500000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 11వ తేదీన ద్వారకాతిరుమల మండలంలో సిపిఐ నిర్వహిస్తున్న ప్రచార ఆందోళన పాదయాత్ర జీవో పర్యటిస్తుందని ఆయన తెలిపారు.ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ద్వారకాతిరుమల మండల కార్యదర్శి యడ్లపల్లి రమేష్, సిపిఐ మరియు బి కే యం యు కార్యకర్తలు గుదే ఆశీర్వాదం ఏపూరి వెంకన్న, యడ్లపల్లి సుబ్బారావు, ఏపూరి రాము లు పొనుకమాటి వెంకట్రావు, పెండ్లి గంగరాజు, తవిడిపూడి యేసు, యడ్లపల్లి లక్ష్మి, ఏపూరి శ్యామల డొక్కా బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమలలో మాదిగ మాస్టిన్ల సాహస ప్రదర్శన పాల్గొన్న ప్రభుత్వ వీప్ బొలిశెట్టి శ్రీనివాస్



గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 2 గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమలలో జనసేన నాయకురాలు దిరిసిన ఫాతిమారాణి ఆధ్వర్యంలో మాదిగ మాస్టిన్ల సాహస విన్యాసాలు, జానపద కళా ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో మాదిగ మాస్టిన్లు 100 కిలోల బరువున్న




రాళ్లతో విన్యాసాలు, ప్రాణాలకు తెగించి ప్రమాదకర వీధి విన్యాసాలు, వెంట్రుకలతో బరువైన వాహనాలను లాగడం, కొబ్బరికాయలను గాలిలోకి ఎగరేసి తలతో పగులగొట్టడం వంటి అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. అదేవిధంగా సాంప్రదాయ డప్పు, కిన్నెర వాయిద్యాలు, జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, మాదిగ మాస్టిన్ల ప్రతిభ గురించి నేటి సమాజానికి సరైన అవగాహన లేదన్నారు. జీవనోపాధి కోసం ప్రాణాలకు తెగించి సాహస విన్యాసాలు చేస్తున్న వీరికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒలింపిక్స్తో పాటు ఇతర అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనే అవకాశాలు కల్పిస్తే తమ ప్రతిభను ప్రపంచానికి చాటగలరని అభిప్రాయపడ్డారు. అలాగే వీరికి పెన్షన్లు, సంక్షేమ పథకాలు, ఇతర అవసరాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నరసింహమూర్తి, గోపాలపురం నియోజవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.8 లక్షల విలువైన 41 సెల్ఫోన్ల రికవరీ బాధితులకు అందజేసిన సీఐ అజయ్కుమార్ సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ సమయంలోనే గుర్తింపు







మార్కాపురం జిల్లా స్టాఫర్ ఉప్పలపాటి రమేష్ ఆగస్టు 2( యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రజలు పోగొట్టుకున్న, చోరీకి గురైన రూ.8 లక్షల విలువైన 41 సెల్ఫోన్లను పోలీసులు రికవరీ చేసి బాధితులకు అందజేశారు. మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం సీఐ కె. అజయ్కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, ఐటీ కోర్ బృందం, క్రైమ్ టీమ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సెల్ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఆదివారం యర్రగొండపాలెం పోలీస్స్టేషన్లో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ అజయ్కుమార్ బాధితులకు సెల్ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు పోగొట్టుకున్న సెల్ఫోన్లకు సంబంధించిన ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంగా తీసుకొని, సాంకేతిక ఆధారాలతో తక్కువ సమయంలోనే 41 సెల్ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ఇందుకు కృషి చేసిన పోలీసు సిబ్బంది, ఐటీ కోర్, క్రైమ్ బృందాలను అభినందించారు.తమకు తిరిగి సెల్ఫోన్లు అందడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డీఎస్పీ, సీఐ అజయ్కుమార్, ఎస్ఐలు, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## సిడిపిఓ.హేమలత భాస్కర్ ఆధ్వర్యంలో చెంచు చిన్నారులకు దుస్తుల పంపిణీ



మార్కాపురం జిల్లా స్టాఫర్ ఉప్పలపాటి రమేష్ ఆగస్టు 2( యర్రగొండపాలెం మండలంలోని గాంధీనగర్, శాంతినగర్, దద్దనాల, చెంచుగూడెం ప్రాంతాల్లో పేదరికంతో బాధపడుతున్న నిరుపేద చెంచు చిన్నారులకు ఆదివారం దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 40 మంది చిన్నారులకు సీడీపీఓ హేమలత భాస్కర్ తన సొంత ఖర్చులతో, తన అన్న జ్ఞాపకార్థం దుస్తులను అందజేశారు.వారం క్రితం ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన సందర్భంగా చిన్నారులు కనీసం ధరించేందుకు తగిన దుస్తులు కూడా లేని దయనీయ పరిస్థితిని ఆమె గమనించారు. దీంతో మానవత్వంతో స్పందించిన సీడీపీఓ హేమలత భాస్కర్, వారికి అవసరమైన దుస్తులను అందించి ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో చెంచు ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. తమ పిల్లలకు అండగా నిలిచిన సీడీపీఓ హేమలత భాస్కర్కు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఏఎన్ఎం జుత్తిక లీల పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభ

అంకితభావంతో 26 ఏళ్ల సేవ.. ఘన సన్మానంతో జుత్తిక లీలకు ఆత్మీయ వీడ్కోలు



నెల్లిమర్ల నియోజకవర్గం ఆగస్ట్ 02(పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం జుత్తిక లీల పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ అభినందన సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వైద్యాధికారులు డాక్టర్ ఎస్. ప్రమీల దేవి, డాక్టర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు, గతంలో ఆమెతో కలిసి పనిచేసిన సిబ్బంది, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, ఆశా కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు జుత్తిక లీల అందించిన సేవలను హృదయపూర్వకంగా కొనియాడారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆమె చూపిన అంకితభావం, సేవా తత్పరత, ఆప్యాయతతో కూడిన వ్యవహార శైలి అందరికీ ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఆమెతో కలిసి పనిచేసిన సహచరులు తమ అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. జుత్తిక లీల మొత్తం 26 సంవత్సరాలపాటు ఆరోగ్య శాఖలో విశిష్ట సేవలు అందించారు. అందులో రాకోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 10 సంవత్సరాలు, పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 16 సంవత్సరాలు అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారు. 2026 జూన్ 30న పదవీ విరమణ పొందారు. ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో విధులు నిర్వహించి ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలకు తావివ్వకుండా ఆదర్శ ఉద్యోగిగా నిలిచారని వైద్యాధికారులు ప్రశంసించారు. ఈ సన్మాన సభలో తోట భాస్కరరావు--లీల దంపతులను ఘనంగా సత్కరించి, పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యురాలు డాక్టర్ లక్ష్మీ శైలజ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వేదమణి, డిప్యూటీ హెచ్ఈఓ విజయలక్ష్మి, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వర్మ, సూపర్వైజర్ ఉమాపతి, నాయుడు, గణపతి, ఆరోగ్య సహాయకుడు ఆర్.వి. రమణ, స్టాఫ్ నర్సులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ విద్యాశాఖ నారా లోకేష్ ఆదేశాలు మేరకు తణుకులో పెన్షన్ పంపండి





ఆగస్టు 2 ప్రతినిధి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు ఐటీ శాఖ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ తణుకు శాసనసభ్యులు శ్రీ ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కలగర వెంకటకృష్ణ రావు ఆదేశాలతో తణుకు టౌన్ ఆరో వార్డు పెన్షన్ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ఆరో వార్డు ఇన్చార్జి సిర్రా సుధాకర్ కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మీ భూమికి రక్షణ కూటమి ప్రభుత్వ బాధ్యత - తుగ్గలిలో నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ.



తుగ్గలి, ఆగస్టు02:"మీ భూమికి రక్షణ కూటమి ప్రభుత్వ బాధ్యత" అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర చేతుల మీదుగా నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను లబ్ధిదారులకు ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతుల సొంత భూమికి పూర్తి రక్షణ కల్పించిందని తెలిపారు. భూ రికార్డులను పారదర్శకంగా, అవినీతి రహితంగా ఉంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఐక్యంగా రైతులు తమ భూమి విషయంలో ఎలాంటి సమస్యలు ఎదుర్కోకుండా డిజిటల్ పాస్ పుస్తకాల ద్వారా పూర్తి భద్రత కల్పించామని కొనియాడారు. రైతే రాజు అన్న నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రతి రైతు కుటుంబానికి మేలు జరిగే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వరలక్ష్మి, వీఆర్వో నవీన్ పటేల్, గ్రామ పెద్దలు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన పాస్ పుస్తకాలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వ చర్యలపై హర్షం వ్యక్తం చేసి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ను కలిసిన నూతన ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి



అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 02 :సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ను నూతనంగా నియమితులైన సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో శాలువా, పూలబొకేతో ఎమ్మెల్యేను వెంకటాచారి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి సింగరేణి ఏరియా అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం, సత్తుపల్లి నియోజకవర్గానికి సింగరేణి సంస్థ ద్వారా అందించే సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు బొల్లం శ్రీనివాస్, ప్రహ్లాద్, సునీల్ వర్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

# అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ

పేదల భూములు

కాజేసిన వారిని వదిలిపెట్టం

నిషేధిత జాబితాలో కొత్తగా

అంగుళం భూమి కూడా చేర్చలేదు

భూముల ధరల సవరణతో స్టాంప్స్

రిజిస్ట్రేషన్ల ఆదాయం 20% వరకు

పెరుగుదల

త్వరలో అసైన్డ్

భూములపై

సమగ్ర విధాన నిర్ణయం

కేంద్రం నిధులు ఇవ్వకపోయినా

ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు చెల్లిస్తాం



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జూలై 2ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణంతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు. కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితాలనే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. క్యాబ్ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి గారు విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఫైనల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు. భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వ అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ & రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## కేక్ కట్ చేసి, స్నేహబంధాన్ని చా టిన చిన్నారుల ఫ్రెండ్షిప్ డే వేడు కలు.



నారాయణపేట జిల్లా-- ప్రతినిధి02 ( నారాయణపేట పట్టణంలోని బు రుడు వాడిలో ఆదివారం ఫ్రెండ్షిప్ డే వేడుకలను చిన్నారులు ఘ నంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా చిన్నారులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలు పుకుంటూ,స్నేహబంధం గొప్పత నాన్ని చాటిచెప్పారు. అనంతరం స్నేహం, ప్రేమ, పరస్పర గౌరవం, ఐక్యతతో ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. చిన్నారులు ఆట పాటలతో సందడి చేస్తూ వేడుక లను ఆనందంగా జరుపుకున్నా రు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రు లు, స్థానికులు పాల్గొని చిన్నారు లకు ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తె లియజేశారు. చిన్నప్పటి నుంచే మంచి స్నేహాలు, మంచి విలువ లు అలవర్చుకోవాలని పెద్దలు సూచించారు.

## ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిపై కక్షపూరిత కేసులు తగదు - వైసీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి



తుగ్గలి ఆగస్టు 02. (ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిపై అక్రమంగా కేసులు బనాయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వైఎస్ఆర్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, చిప్పగిరిలో టీడీపీ నేతల దాడిలో గాయపడ్డ వైసీపీ కార్యకర్తలను పరామర్శించడానికి వెళ్లిన ఎమ్మెల్యే విరూపాక్షిపై పోలీసులు నిరాధార కేసులు పెట్టడం దారుణమన్నారు. ఇదంతా రాజకీయ కక్షతో చేస్తున్న కుట్రేనని ఆరోపించారు. వైసీపీ శ్రేణుల ఇలాంటి బెదిరింపులకు, అక్రమ కేసులకు ఏమాత్రం భయపడబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం, పోలీసులు పక్షపాతం వీడి నిజాయితీగా వ్యవహరించాలని, నమోదు చేసిన తప్పుడు కేసులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా నాగేష్, జెడ్పీటీసీ పులికొండ నాయక్, వైస్ ఎంపీపీలు మల్లికార్జున రెడ్డి, ఎర్ర నాగప్ప, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రగుడి రామచంద్రారెడ్డి, మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాతన మోహన్ రెడ్డి, పెండేకల్ కారం భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షుడు అట్ల గోపాల్ రెడ్డి, టీఎండి హుస్సేన్, చాంద్ బాషా, ఎంపీపీ సలహాదారులు హనుమంతు, ఉప్పర్లపల్లె ప్రభాకర్ రెడ్డి, ఐటీ వింగ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, గిరిగెట్ల విష్ణువర్ధన్ రెడ్డి, గంత రఘు, భీమ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తీసేసిన పట్టాను మళ్లీ ఎక్కించారు..! ఆధారాలు అడిగితే 'లేవు'

- ఏడాదిగా ఆర్జీలకి సమాధానం లేదు.. పెద్దపల్లి జిల్లాలో న్యాయం ఎక్కడ..?

- ప్రజావాణిలో వరుస ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం..

- స్వతంత్ర విచారణ కోరుతున్న మొట్లపల్లి యువకుడు..






ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 02 పెద్దపల్లి జిల్లా, కాల్వ శ్రీరాంపూర్ మండలం, మొట్లపల్లిలో జరిగిన సంఘటనపై "తప్పు చేసిన అధికారులే విచారణ చేస్తే న్యాయం ఎలా జరుగుతుంది?" అని మొట్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మటి రవికిరణ్ ప్రశ్నిస్తున్నాడు. భూమి పట్టా వ్యవహారంలో రెవెన్యూ శాఖలో తప్పు జరిగినట్లు తాను ఆరోపిస్తున్న అక్రమాలపై గత ఏడాదికిపైగా పోరాడుతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత సోమవారం ప్రజావాణి 8 పేజీలతో జిల్లా అధికారులకు సమర్పించినప్పటికీ, విచారణ ముందుకు సాగడం లేదని, మళ్లీ ఇచ్చిన అర్జీ పై స.హా. చట్టం ద్వారా అడిగినా కూడా సమాధానాలు కరువు అని పేర్కొన్నాడు... బాధితుడు ఆరోపణల ప్రకారం మొట్లపల్లి గ్రామంలో సర్వే నంబర్ 352/అ-2లో తొలగించిన పట్టాను కొద్ది రోజులకే మళ్లీ నమోదు చేశారని, దీనికి సంబంధించిన వారసత్వ పత్రాలు, కొనుగోలు ఆధారాలు, రికార్డులు ఇవ్వాలని పలుమార్లు కోరినా ఇప్పటివరకు అధికారులు ఒక్క ఆధారాన్ని కూడా చూపలేదని తెలిపారు. అంతేకాకుండా, సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కింద దాఖలు చేసిన దరఖాస్తులకు కూడా ఏడాదికి పైగా "రికార్డులు లభ్యం కాలేదు" అనే సమాధానాలే వస్తున్నాయని ఆరోపించారు. ఆధారాలు లేనప్పుడు పట్టా ఎలా నమోదు చేశారని ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. రవికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ అంశంపై జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ప్రజావాణి, రాష్ట్ర ప్రజావాణి, పోలీసు శాఖలకు అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ, ఫిర్యాదు ఎదుర్కొంటున్న అధికారులకే విచారణ అప్పగించడం వల్ల నిజాలు వెలుగులోకి రావడం లేదని అన్నారు. అంతేకాదు, తన వద్ద భూమికి సంబంధించిన అసలు పత్రాలు, సాక్ష్యులు, గ్రామ పెద్దలు ఉన్నప్పటికీ వారిని ఒక్కసారి కూడా విచారించలేదని, అధికారులు వాంగ్మూలాలకే పరిమితమై విచారణ సాగుతోందని ఆరోపించారు. సర్వే నంబర్ 352/అ-1లో పట్టా పునరుద్ధరణ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగినప్పటికీ, దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదు సామెతను మండల అధికారులు అవలంబిస్తున్నారని.. ముఖ్యంగా ఒకవైపు జిల్లా కలెక్టర్ కి పట్టాను పరిశీలించి న్యాయబద్ధంగా చేసినప్పటికీ తన ఇంటి ప్రహరీ గోడ నిర్మాణాన్ని కొందరు అడ్డుకుంటున్నారని, హద్దులు చూపించి తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

### ప్రజావాణి ఫిర్యాదులపై పర్యవేక్షణ లోపంతో పరిష్కారాలు శూన్యం

బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం , "ప్రజావాణిలో అర్జీలు ఇస్తున్న సందర్భంలో ఉన్నతాధికారులు సంబంధిత శాఖకు అధికారికి బదిలీ చేసి చేతులు దులుపుకుంటున్నారు అదికాక ఆ అధికారి దగ్గరికి వెళ్తంటే ఈ అధికారి దగ్గరికి వెళ్లండి మేము పంపించేశాం అయిపోయింది మీరు అక్కడికే వెళ్లండి.అటు ఇటు తిప్పుతూ ఉండటంతో ఆర్జిలను వేస్తున్న కానీ సంవత్సరాలు గడుస్తున్నా పరిష్కారం లేదు. అధికారులు తమ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నమే చేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా స్థాయి స్వతంత్ర అధికారితో విచారణ జరిపించి, అక్రమాలకు పాల్పడిన వారిపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాన ఆరోపణలు తొలగించిన పట్టాను తిరిగి నమోదు చేశారనే ఆరోపణ. వారసత్వ, కొనుగోలు ఆధారాలు ఇప్పటికీ అందించలేదని ఆరోపణ. ఆర్జిల దరఖాస్తులకు ఏడాదికి పూర్తి సమాచారం ఇవ్వలేదనే ఆరోపణ ఉన్నాయి.

RIGHT TO INFORMATION

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\